RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 244 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

శనివారం 07, జనవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## సుప్రీం కోర్టుకు మరో 44 మంది జడ్జిలు

### సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం



న్యూఢిల్లీ,జనవరి6(ప్రజామంటలు): సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకం కోసం మూడు రోజుల్లో 44 మంది జడ్జీల పేర్లను ప్రకటించనున్నట్లు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. న్యాయ మూర్తుల నియామకంలో జాప్యంపై దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న పేర్లను వీలైనంత త్వరగా క్లియర్ చేయాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని

మిగతా... 2లో

# దేశానికి వేగు చుక్క మన తెలంగాణ

- నిధులు మళ్లించారని రుజువు చేస్తే రాజీనామా చేస్తా..
- కిషన్ రెడ్డి సిగ్గులేని నేత అంటూ మండిపడ్డ కెటీఆర్
- లేదంటే కిషన్ రెడ్డి రాజీనామా చేస్తారా
- కిషన్ రెడ్డి సిగ్గులేని నేత అంటూ మండిపడ్డ కెటీఆర్



సూర్యాపేట,జనవరి6(ప్రజామంటలు): కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఆ పార్టీ ఎంపిలకు సిగ్గుశరం, లజ్జలేదని మంత్రికెటీఆర్ మండిపడ్డారు. నిధులు దారిమళ్లించారని కిషన్ రెడ్డి సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నిధులు తెలంగాణవి తీసుకుని బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఖర్చుచేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు నోరు తెరిస్తే పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని మంత్రి కేటీఆర్ అన్నారు. మతం పేరుతో రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి టార్గెట్ గా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. తెలంగాణ కట్టిన డబ్బులు తీసుకెళ్లి.. ఇతర రాష్ట్రాల అభివృద్ధికి వాడుతున్నారని మండిపడ్డారు. తాను చెప్పింది తప్పుని రుజువు చేస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని అని అన్నారు. లేకపోతే కిషన్ రెడ్డి కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేయాలని కేటీఆర్ సవాల్ విసిరారు. కిషన్ రెడ్డి లాంటి సన్నాసి నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నాడు. ఆయన మాట్లాడేవన్ని అబద్దాలు.. నిలదీస్తే ఒక్క సమాధానం కూడా చెప్పడని మండిపడ్డారు. హుజుర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీజేపీ వల్ల కార్పొరేట్ శక్తులు బాగుపడ్డాయి. ప్రజలు మాత్రం మరింత అగాధంలోకి వెళ్లారు. మోదీ వల్ల దేశం అప్పులపాలైంది.. దేశం అభాసు పాలైందన్నారు. దేశానికి వేగు చుక్క

మిగతా... 2లో



## ఎమ్మెల్యే సైదిరెడ్డి కృషి ప్రశంసనీయం

### హుజూర్‌నగర్‌లో మంత్రి కెటిఆర్

నల్లగొండ: ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాలు మాట్లాడుతాం. అప్పుడు మీ నిర్ణయం మీరు తీసుకోవచ్చు. కానీ పని చేసిన

మిగతా... 2లో



## పార్టీ ఫిరాయింపులపై చర్యలు తీసుకోవాలి

- పార్టీ మారిన 12మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఫిర్యాదు
- మొయినాబాద్ పిఎస్‌లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు
- కెసిఆర్ అహంకారానికి సమాధి కట్టాలన్న రేవంత్

హైదరాబాద్,జనవరి6(ప్రజామంటలు): సీఎం కేసీఆర్ అహంకారానికి తెలంగాణ సమాజం సమాధి కట్టాలని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు లేకుండా చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఫిరాయించిన 12 మంది ఎమ్మెల్యేలపై మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన అనంతరం ఆయన మల్లు భట్టి విక్రమార్క తదితరులతో కలసి మీడియాతో మాట్లాడారు. తమ ఫిర్యాదుపై లోతుగా విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపులపై సీబీఐ, ఈడీకి సైతం ఫిర్యాదు చేస్తామని అవసరమైతే న్యాయ పోరాటానికి సిద్ధమని ప్రకటించారు. కేసీఆర్ పరిపాలనను పక్కన పెట్టి

మిగతా... 2లో

## 26 నుంచి రేవంత్ పాదయాత్రకు సన్నాహాలు

- పాదయాత్ర ప్రారంభ స్థలిపై త్వరలోనే స్పష్టత

హైదరాబాద్,జనవరి6(ప్రజామంటలు): తెలంగాణలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పాదయాత్రకు ముహూర్తం ఖరారు అయ్యింది. ఈనెల 26 నుండి పాదయాత్ర చేస్తామని చెప్పారు. పాదయాత్ర ఎక్కడి నుంచి ప్రారంభించాలనే దానిపై మూడు ప్రాంతాలు పరిశీలనలో వున్నాయని తెలిపారు. భద్రాచలం, జోడేఘడ్, జోగులాంబ వీటిలో ఏదోఒకటి ప్లేస్ ఫైనల్ అవుతుందన్నారు. తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇన్ ఛార్జ్ వచ్చిన తర్వాత్త ÷నైల్ చేస్తామని స్పష్టం చేశారు. రోజుకు 19 కిలోమీటర్లు, 126 రోజులు యాత్ర ఉంటదని తెలిపారు. అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలు అందరూ సమన్వయంతో పనిచేయాలని మీడియా చిట్ చాట్‌లో

మిగతా... 2లో

## రాష్ట్రంలో దుర్మార్గపు పాలన

### సర్పంచ్‌లంతా బిఆర్ఎస్‌ను వీడాలి : ఎంపి ధర్మిపురి అర్వింద్ పిలుపు



జగిత్యాల,జనవరి6(ప్రజామంటలు): రాష్ట్రంలో దుర్మార్గపు పాలన సాగుతుందని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ అన్నారు. అరిగోస పెడుతున్న బీఆర్ఎస్ పార్టీని వీడాలని సర్పంచులకు సూచించారు. రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ రాలేదని.. సీఎం కేసీఆర్ నుంచి ఎమ్మెల్యే వరకు అందరూ పర్సంటేజీలు అడగడంతో పరిశ్రమలు పెట్టడానికి

మిగతా... 2లో

## తెలంగాణలో కొత్త వేరియంట్

### గుర్తించిన వైద్యనిపుణులు

హైదరాబాద్,జనవరి6(ప్రజామంటలు):రాష్ట్రంలో కరోనా కొత్త వేరియెంట్ కేసు నమోదైంది. తాజాగా ప్రమాదకరమైన ఒమిక్రాన్ వేరియంట్ కేసు వెలుగులోకి వచ్చింది. దేశంలో గురువారం ఒక్కరోజే 8మందికి కొత్త వేరియంట్ సోకింది. చైనాతో పాటు ప్రపంచంలోని పలు దేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్నాయి. కొత్త కొత్త వేరియెంట్లు పుట్టుకొస్తున్న నేపథ్యంలో, కరోనాను



మిగతా... 2లో

## చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ ఆదర్శం

### దివ్యాంగ దత్తపుత్రికలకు కోర్టు కార్యకలాపాల వివరణ

న్యూఢిల్లీ,జనవరి6(ప్రజామంటలు): భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ శుక్రవారం అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆయన తన పెంపుడు కుమార్తెలను సుప్రీంకోర్టుకు తీసుకొచ్చి, తన చాంబర్‌ను చూపించి, కోర్టు కార్యకలాపాలను వివరించడంతో న్యాయమూర్తులు, న్యాయవాదులు ఆసక్తిగా గమనించారు. ప్రియాంక (20), మహి (16) అనే ఇద్దరు దివ్యాంగులను జస్టిస్ చంద్రచూడ్ తన కుమార్తెలుగా

మిగతా... 2లో



## నేడే సరళ్ యాప్ షురూ...

- వర్చువల్‌గా ప్రారంభించనున్న బీజేపీ అధ్యక్షుడు నడ్డా
- పార్టీ బలోపేతం, ఎన్నికలపై శ్రేణులకు దిశానిర్దేశం
- యాప్‌తో ఇప్పటికే పలు రాష్ట్రాల్లో సత్ఫలితాలు

న్యూఢిల్లీ, జనవరి 6 (ప్రజామంటలు): తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పనిచేస్తున్న బీజేపీ.. పార్టీ బలోపేతంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇందులో భాగంగా శనివారం రాష్ట్రంలో 'సంఘటన్ రిపోర్టింగ్ అండ్ అనాలసిస్ (ఎస్ఏఆర్ఏఎల్-సరళ్)' యాప్‌ను ఆవిష్కరించనుంది. సంఘటన్ మహా విస్తార్ అభియాన్‌లో భాగంగా పార్టీ విధానాలు, కార్యక్రమాలను కార్యకర్తలందరికీ చేరవేయాలనే లక్ష్యంతో ఈ యాప్‌ను




రూపొందించారు. ఉదయం 10 గంటలకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఢిల్లీ నుంచి వర్చువల్‌గా యాప్‌ను ప్రారంభించనున్నారు. అనంతరం ఆయన పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడతారు. పార్టీని బలోపేతం, రాబోయే ఎన్నికల వ్యూహాలపై దిశానిర్దేశం

మిగతా... 2లో

## ప్రజానాడి




## బిజెపి తీరు రాజ్యాంగ విరుద్ధం

### మండిపడ్డ ఢిల్లీ సిఎం కేజ్రీవాల్

న్యూఢిల్లీ,జనవరి6(ప్రజామంటలు): ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ కౌన్సిలర్‌ల మధ్య చోటుచేసుకున్న రభసపై ఆప్ చీఫ్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రివాల్ స్పందించారు. ఎంసీడీలో బీజేపీ వ్యవహరించిన తీరు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధంగా ఉందని విమర్శించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 ఆర్ ప్రకారం.. నామినేటెడ్ సభ్యులకు మేయర్,




డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం లేదన్నారు. అయినా, ఇవాళ ఎంసీడీలో నామినేటెడ్ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించి మేయర్ ఎన్నికల్లో ఓట్లు

మిగతా... 2లో

## తుది రాత పరీక్షకు 53.7% మంది

### పోలీసు నియామకాల్లో ముగిసిన శరీర దారుఢ్య పరీక్షలు

హైదరాబాద్, జనవరి 6 (ప్రజామంటలు): రాష్ట్రంలో జరుగుతున్న పోలీసు నియామకాలకు సంబంధించిన మరో అంకం ముగిసింది. పోలీసు శాఖలోని ఎస్సై, కానిస్టేబుల్‌తోపాటు ఆయా విభాగాల్లోని వివిధ పోస్టుల భర్తీకి నిర్వహించిన శరీర దారుఢ్య పరీక్షలు




గురువారంతో ముగిశాయి. ఆయా పోస్టులకు నిర్వహించిన ప్రాథమిక రాత పరీక్షలో ఉత్తీర్ణులైన వారిలో మొత్తం 2,07,106 మంది అభ్యర్థులు శరీర దారుఢ్య పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో క్వాలిఫై అయిన 1,11,209 మంది తుది రాత పరీక్షకు అర్హత సాధించారు. ఇందులో 83,449 మంది పురుషులు, 27,760 మంది మహిళలు ఉన్నారు. మొత్తం 53.70 శాతం మంది తుది పరీక్షకు అర్హత సాధించారని, 2018-19తో పోలిస్తే ఇది 5.18 శాతం అధికమని నియామక బోర్డు ఛైర్మన్ డా. వీవీ శ్రీనివాస్ రావు వెల్లడించారు. 2018-19 నోటిఫికేషన్ శరీర దారుఢ్య పరీక్షల్లో 48.52% మంది అభ్యర్థులు క్వాలిఫై అయ్యారన్నారు. ఈ సారి పూర్తి స్థాయిలో టెక్నాలజీని ఉపయోగించడం వల్ల అభ్యర్థుల ఎంపికలో తప్పిదాలు జరగలేదని, తద్వారా అర్హత శాతం పెరిగిందని తెలిపారు. లాంగ్ జంప్‌లో పురుషులు 83%, మహిళలు-80%, షాట్‌పుట్‌లో పురుషులు-91%, మహిళలు 96% అర్హత సాధించారు. ఆయా పోస్టులకు అభ్యర్థుల ఎంపికలో చివరిగా నిర్వహించే తుది రాత పరీక్ష మార్చిలో చేపట్టేందుకు నియామక బోర్డు ఏర్పాట్లు చేస్తోంది.

మిగతా... 2లో

## సొంతూళ్లకు వెళ్లేవారికి సంక్రాంతి బస్సులు

### అదనపు ఛార్జీలు లేకుండా బస్ సౌకర్యం

### అధికారులతో సమీక్షించిన ఎండి సజ్జన్నార్

హైదరాబాద్,జనవరి6(ప్రజామంటలు): సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్తున్న ప్రజలను సురక్షితంగా చేర్చేందుకు తెలంగాణ రోడ్డు రవాణా సంస్థకు పోలీస్, రవాణా శాఖ అధికారులు సహకరించాలని సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ కోరారు. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో పోలీస్, రవాణా శాఖ అధికారులతో శుక్రవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. సంక్రాంతికి ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులు, రద్దీ ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యల గురించి టీఎస్ఆర్టీసీ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. సజ్జనర్ మాట్లాడుతూ ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణిస్తే తలెత్తే ప్రమాదాల



గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. పండుగకు సాధారణ చార్జీలతోనే ప్రత్యేక బస్సులను నడుపుతు న్నామని చెప్పారు. సంక్రాంతికి 4,233 ప్రత్యేక

మిగతా... 2లో

## పటాన్‌చెరులో ఇళ్లపట్టాలు అందచేత

### ఇంటింటికీ మంచినీరు అందించిన ఘనత బీఆర్ఎస్‌దే

### మంత్రి హరీష్ రావు వెల్లడి

సంగారెడ్డి,జనవరి6 (ప్రజామంటలు): రాష్ట్రంలో ఇంటిం టికీ మంచినీరు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని రాష్ట్ర, ఆర్థిక, వైద్యఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా పేదలకు ఇళ్ల పట్టాలు అందించిన నియోజకవర్గం పటాన్ చేరని అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా పఠాన్‌చేరు నియోజకవర్గంలో ఇండ్ల స్థలాల పంపిణీలో పాల్గొని లబ్ధిదారులనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలోనే అత్యధికంగా పేదలకు ఇళ్ల పట్టాలు అందించిన నియోజకవర్గం పటాన్ చెరు అని మంత్రి హరీష్ రావు అన్నారు.

మిగతా... 2లో



# ఎమ్మెల్యే సైదిరెడ్డి కృషి ప్రశంసనీయం



(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం, పని చేసిన నాయకులు కోరుకునేది ఒక్కటే. ప్రజలు ఆశీర్వదించాలని, అండగా ఉండాలని. మీరు ఆశీర్వదిస్తే రెట్టింపు ఉత్సాహంతో, డబుల్ స్పీడ్‌తో పని చేస్తాం అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

మునుగోడు నియోజకవర్గం పరిధిలోని చండూరు పట్టణంలో రూ. 40 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంత్రి జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు.

గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన వారు నియోజకవర్గాన్ని అనాథను చేశారు. నాలుగేండ్లలో ఒక్కసారి కూడా నియోజకవర్గంలో పర్యటించలేదు అని గుర్తు చేశారు. కానీ ప్రభాకర్ రెడ్డి గెలిచిన తర్వాత నియోజకవర్గం అంతా కలియ తిరుగుతున్నారు. అందరికీ అండగా ఉండి, మీకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటారు. ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటాం. ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని తూచా తప్పకుండా అమలు చేస్తాం. భవిష్యత్‌లో మీ ఆదరణ, ప్రోత్సాహం ఇదే విధంగా కొనసాగాలని కోరుకుంటున్నాం అని కేటీఆర్ తెలిపారు.

పేదవాడి ముఖంలో చిరునవ్వు లేకపోతే ఆ ప్రభుత్వం పనికిమాలిన ప్రభుత్వం కిందనే లెక్క అని కేసీఆర్ అంటుంటారని కేటీఆర్ గుర్తు చేశారు. ఇంటింటికి మంచినీరు ఇచ్చి ఫ్లోరోసిస్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామని తెలిపారు. ఆడబిడ్డల కష్టాలను తీర్చింది కేసీఆర్ మాత్రమే. సాగునీటి సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నామని చెప్పారు. ఆ సమస్యను పరిష్కరించే బాధ్యత కూడా కేసీఆర్‌దే. ఎన్నికల ముందు ఒకలాగా, ఎన్నికల తర్వాత ఒకలాగా మారిపోయే పార్టీ కాదు.. మారిపోయే ప్రభుత్వం కాదు. ఎన్నికల ముందైనా, ఎన్నికల తర్వాత అయినా ఇచ్చిన మాట నిలబెట్టుకునే దిశగా ప్రయత్నం చేస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. గతంలో ఏనాడైనా ఏ ప్రభుత్వమైనా పేదల కోసం పని చేసిందా? ఆలోచించండి అని ప్రశ్నించారు. ఇవాళ 46 లక్షల మందికి పెన్షన్లు అందుతున్నాయి. గతంలో 29 లక్షల మందికి మాత్రమే పెన్షన్లు వచ్చేవి అని కేటీఆర్ గుర్తు చేశారు.

మీ అందరి ఆశీర్వాదం, అభిమానంతో సరిగ్గా రెండు నెలల కిందట నవంబర్ 6వ తేదీన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. నాడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం. దాంట్లో భాగంగా ఇవాళ చండూరు పట్టణంలో రూ. 40 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసుకున్నాం అని తెలిపారు. రూ. 30 కోట్లతో మెయిన్‌రోడ్డుకు శంకుస్థాపనం చేశాం. రాబోయే నాలుగైదు నెలల్లోనే అందమైన చండూరును పరిచయం చేస్తాం. మెయిన్ రోడ్డు ఒక్కటే కాకుండా 10 వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 3 కోట్లు, మోరిల నిర్మాణానికి రూ.2.5 కోట్లు మంజూరు చేసి, శంకుస్థాపనలు చేశామన్నారు. రూ. 2 కోట్లతో ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మించి, సవ్యమైన వసతి కల్పిస్తాం. రూ. 50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసే షాపింగ్ కాంప్లెక్స్ శంకుస్థాపనం చేశాం. రూ. 2 కోట్లతో నిర్మించబోయే కొత్త మున్సిపల్ భవనానికి శంకుస్థాపనం చేశామని కేటీఆర్ వెల్లడించారు.

పట్టించుకునే శాసనసభ్యుడు ఉంటే.. ఇంత వేగంగా పనులు జరుగుతాయని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే అయి 60 రోజులు అవుతోంది. ఎన్నికల సమయంలో ప్రకటించినట్లు మాదిరిగానే బాధ్యతగా పని చేస్తున్నాము. రెండు నెలల్లో ఇది రెండోసారి రావడం. ఉత్త చేతులతో ఊపుకుంటూ వచ్చి ఊకదంపుడు ఉపన్యాసాలు చేయలేదు. గతంలో వచ్చినప్పుడు ఆరుగురు మంత్రులం కలిసి అన్ని రంగాలపై సమీక్షించాం. వాగ్దానాలు ఇచ్చి వెళ్లాం. దానికి అనుగుణంగా ఇవాళ రూ. 40 కోట్లతో చండూరు పట్టణంలో, గట్టుప్పల్‌లో రూ. 8 కోట్ల 91 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశామని తెలిపారు. ఎన్నో రకాల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. చండూరు పట్టణమైనా, చౌటుప్పల్ పట్టణమైనా, పూర్వపు నల్లగొండ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, పట్టణాలను మార్చే దిశగా ప్రయత్నిస్తున్నాం. కేసీఆర్ నేతృత్వంలో పూర్వపు నల్లగొండ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు బ్రహ్మాండంగా కొనసాగుతున్నాయని కేటీఆర్ స్పష్టం చేశారు.

# దేశానికి వేగు చుక్క మన తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

మన తెలంగాణ అని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్ర ప్రభుత్వం కొత్త ఉద్యోగాల మాట పక్కన పెడితే.. ఉన్న వాటిని ఊడగొడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి.. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను తుంగలో తొక్కుతున్నారని మండిపడ్డారు. మంచి ఎవరు చేస్తున్నారన్నది ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. ప్రజలకు మరింత మంచి చేయడానికే పార్టీ పేరు మార్చామే తప్ప అభివృద్ధి, సంక్షేమం విషయంలో తేడా ఉండదని కేటీఆర్ స్పష్టం చేశారు. 'భారతీయ జనతా పార్టీ ప్రమాదకరమైన పార్టీ, మతాల మధ్య పంచాయతీ పెట్టడం బీజేపీ పని. దాని ఉచ్చులో యువత పడొద్దని అని కేటీఆర్ అన్నారు. హుజుర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన భారత్ రాష్ట్ర సమితి బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. భారతదేశానికి దిక్సూచిలా తెలంగాణ రాష్ట్ర పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. రూ. 30 వేల కోట్లతో దామరచర్లలో అల్ట్రా మెగా పవర్ ప్లాంట్‌ను నిర్మిస్తున్నది తెలంగాణ ప్రభుత్వం అని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారింది.. దేశాన్ని బాగు



చేయాలన్నదే కేసీఆర్ లక్ష్యం అని కేటీఆర్ తేల్చిచెప్పారు.కేంద్రం నుంచి తెలంగాణకు వచ్చే నిధులు రాకపోతే నోరు కూడా మెదపని సన్నాసులు బిజెపి నాయకులు అని కేటీఆర్ నిప్పులు చెరిగారు. తెలంగాణలో మత విద్వేషాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని కుట్రలు చేస్తున్నది బీజేపీ అని మండిపడ్డారు. బిజెపి వల్ల ఒక దళితుడిగాని, ఒక గిరిజన వ్యక్తిగాని బాగుపడ్డ దాఖలాలు లేవు అని స్పష్టం చేశారు. తెలంగాణలో పల్లె ప్రగతి ద్వారా అద్భుతంగా పల్లెలు బాగు పడ్డాయి. భారతదేశంలోనే తెలంగాణా గ్రామ పంచాయతీలు గొప్ప గుర్తింపు తెచ్చుకున్నాయని తెలిపారు. ఉప ఎన్నికల తర్వాత హుజుర్‌నగర్ నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందిందని చెప్పారు. ఎవరి వల్ల రాష్ట్రం ముందుకు పోతుందో ప్రజలే గమనించాలని సూచించారు. టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మారింది.. దేశాన్ని బాగు చేయాలన్నదే కేసీఆర్ లక్ష్యం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. కేంద్రం నుంచి తెలంగాణకు వచ్చే నిధులు రాకపోతే నోరు కూడా మెదపని సన్నాసులు బీజేపీ నాయకులు అని కేటీఆర్ నిప్పులు చెరిగారు. తెలంగాణలో మత విద్వేషాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని కుట్రలు చేస్తున్నది బీజేపీ అని మండిపడ్డారు. బీజేపీ వల్ల ఒక దళితుడిగాని, ఒక గిరిజన వ్యక్తిగాని బాగుపడ్డ దాఖలాలు లేవు అని స్పష్టం చేశారు.

## సొంతూళ్లకు వెళ్లేవారికి సంక్రాంతి బస్సులు

(మొదటి పేజీ తరువాయి)

బస్సులను ఏర్పాటు చేశామని వివరించారు. జేబీఎస్ నుంచి 1184, ఎల్బీనగర్ నుంచి 1133, అరాంఘర్ నుంచి 814, ఉప్పల్ నుంచి 683, కేపీహెచ్‌బీ/బీహెచ్ఈఎల్ నుంచి 419 ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని అన్నారు. ఈ నెల 10 నుంచి 14 వరకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, ఆయా రోజుల్లో పోలీస్, రవాణా అధికారులు సంస్థకు సహకరించాలని కోరారు. సొంత వాహనాల్లో ప్రయాణికులను తరలించే వారిపై నిఘా పెట్టాలని సూచించారు. నిజామాబాద్, కరీంనగర్, మెదక్ వెళ్లే బస్సులు జేబీఎస్ నుంచి, ఖమ్మం, నల్లగొండ, విజయవాడ మార్గాల్లో వెళ్లే బస్సులు ఎల్బీనగర్ నుంచి, మహబుబ్‌నగర్, కర్నూలు వైపు వెళ్లే బస్సులు అరాంఘర్ నుంచి, వరంగల్,హనుమకొండ, తొర్రూర్ వైపు వెళ్లే బస్సులు ఉప్పల్ నుంచి, సత్తుపల్లి, భద్రాచలం, విజయవాడ వైపునకు వెళ్లే బస్సులు కేపీహెచ్‌బీ/బీహెచ్ఈఎల్ నుంచి బయలుదేరుతాయని పేర్కొన్నారు.

## సుప్రీం కోర్టుకు మరో 44 మంది జడ్జిలు

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించింది. హైకోర్టుల కొలీజియం సిఫారసు చేసి, ప్రభుత్వం వద్ద పెండింగ్‌లోనున్న 104 మంది జడ్జీల పేర్లనుండి 44 మందిని ఎంపిక చేసి ఈ వారాంతంలో సుప్రీంకోర్టుకు పంపే అవకాశం ఉందని అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి కోర్టుకు తెలిపారు. అయితే కొలీజియం సిఫారసు చేసిన జాబితాలో ఐదు పేర్లపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయని వెంకటరమణి జస్టిస్ ఎస్.కె. కౌల్, ఎ.ఎస్.ఓకాలతో కూడిన ద్విసభ్య ధర్మాసనానికి తెలిపారు. ఈ కేసు విచారణను కోర్టు వచ్చేనెల 3వ తేదీకి వాయిదా వేసింది. సుప్రీంకోర్టు పదోన్నతి కోసం జస్టిస్ పంకజ్ మిథాల్, సంజరు కరోల్, రాజస్థాన్, పాట్నా హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులతో సహా ఐదుగురు పేర్లను డిసెంబర్ నెలలో సిజెఐ నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసిన సంగతి తెలిసిందే.

# రాష్ట్రంలో దుర్మార్గపు పాలన

(మొదటి పేజీ తరువాయి)

పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన అమలు చేయనందున గత నాలుగేండ్లుగా వర్షాలతో రైతులు పంటలు నష్టపోతున్నా బీమా ప్రయోజనం పొందలేక



పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త సమావేశంలో ఎంపీ అర్వింద్ పాల్గొన్నారు. కామారెడ్డిలో రైతులు రోడ్డుపై కూర్చొని ధర్నా నిర్వహిస్తే బయటకు రావొద్దని మంత్రి కేటీఆర్ కలెక్టర్‌కు ఫోన్ చేయడాన్ని అర్వింద్ తప్పుబట్టారు. ఇదేనా రైతు రాజ్యం అని ప్రశ్నించారు. 112 నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలు ప్రభుత్వ వైఫల్యాలపై త్వరలోనే కేంద్రానికి నివేదిక అందజేస్తామన్నారు. బీజేపీకి నిజమైన బలం కార్యకర్తలేనని.. రాష్ట్రంలో బీజేపి ప్రభుత్వం వస్తే డబల్ ఇంజన్ సర్కార్ తో రైతుల ఇబ్బందులు తొలగిపోతాయని చెప్పారు. రైతు రుణమాఫీ కోసం బడ్జెట్లో రూ.20,106 కోట్లు కేటాయిస్తే అందులో నుంచి కేవలం రూ.10,171 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. అందులో కేవలం 6 శాతం మాత్రమే రైతులకు కేటాయించారని తెలిపారు. కేంద్రంలో రైతు రాజ్యం తీసుకొచ్చే బీఆర్ఎస్ పార్టీ సర్పంచులకు కేంద్రం కేటాయించిన నిధులను మాయం చేసిందని విమర్శించారు. మంత్రి ప్రశాంత్ రెడ్డిపై ఎంపీ ధర్మపురి అరవింద్ ఘాటు విమర్శలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. 'మంత్రి ప్రశాంత్ రెడ్డి ఓ బేవకూఫ్. నీ పని నువ్వు చేసుకో.. నన్ను గెలకొద్దు.

అరేయ్ బేవకూఫ్... ఆయుస్మాన్ భారత్ తెచ్చింది మోదీ కాదా. కల్వకుంట్ల కేసీఆర్ దుర్మార్గుడు. ప్రశాంత్ రెడ్డి నువ్వు ఏం తింటున్నావ్ అసలు. నన్ను కొట్టుడు కాదు. మిమ్మల్నే ఎడమ కాలు చెప్పుతో కొట్టాలి. మీ కారు సింబల్‌కు చెప్పు సింబల్ పెట్టుకోండి' అంటూ అరవింద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# నేడే సరళ్ యాప్ షురూ...

(మొదటి పేజీ తరువాయి)

చేయనున్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీల సభ్యులు, అధ్యక్షులు, మండల అధ్యక్షులు, శక్తి కేంద్రాలు, నియోజకవర్గాలు, పార్లమెంటు ఇన్‌చార్జిలు, కొత్తగా నియమించిన పాలక్‌లు పాల్గొంటారు. వీరందరూ వారి వారి ప్రాంతాల నుంచే యాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు. రాష్ట్రంలో మొత్తం 6973 శక్తి కేంద్రాలు, 34,867 బూత్‌లు ఉన్నాయి. రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్ ఛుగ్, సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జి సునీల్ బన్సల్ హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారని బీజేపీ నేతలు తెలిపారు. సరళ్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడానికి ఇప్పటికే ఎంపిక చేసిన కార్యకర్తలకు క్యూఆర్ కోడ్ పంపించారు. పార్టీ శ్రేణులు, అభిమానులు ఈ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. లేదా 6359119119 నంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వొచ్చు. ఈ యాప్‌లో దేశవ్యాప్తంగా ఉన్న బూత్‌లు, శక్తి కేంద్రాలు, జిల్లాలు, మండలాలు, విభాగాలు, రాష్ట్రాలకు సంబంధించిన సమాచారం మొతాన్ని పొందుపరిచారు. ఇది సోషల్ మీడియాకు కూడా అనుసంధానమై ఉంటుంది. అధిష్ఠానం నిర్వహించబోయే కార్యక్రమాలు, దేశంలో పార్టీ ప్రముఖుల రోజువారీ కార్యక్రమాల వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకునే వీలుంటుంది. ఇప్పటికే గుజరాత్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో సరళ్ యాప్‌ను వినియోగించుకొని మంచి ఫలితాలు సా?ధించామని పార్టీ నేతలు చెబుతున్నారు. తెలంగాణలో కూడా ఈ యాప్ వల్ల తమకు, పార్టీకి కలిసి వస్తుందని అంటున్నారు.

# పటాన్‌చెరులో ఇళ్లపట్టాలు అందచేత



(మొదటి పేజీ తరువాయి)

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని 5 మండలాలకు చెందిన 738 మంది లబ్దిదారులకు జీవో58 ద్వారా మంజూరైన ఇండ్ల పట్టాలను మంత్రి హరీష్ రావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, టీఎస్ఎంఐడీ ఛైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శరత్ కుమార్ పాల్గొ?న్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పూర్తి పారదర్శకతతో పట్టాల పంపిణీకి కృషి చేసిన జిల్లా, మండల స్థాయి అధికారులకు మంత్రి అభినందనలు తెలియజేశారు.



జిల్లాలో 830 మందికి జీవో నంబర్ 58 ద్వారా ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామన్న హరీష్ రావు... నేటి నుండి ఇక్కడి ప్రజలు ఇంటి యాజమానులుగా మారారని చెప్పారు. ఇంటింటికి రక్షిత మంచినీరు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు. పేదల కోసం రాష్ట్రంలోనే అత్యధికంగా పటాన్ చెరు నియోజకవర్గంలో 13 బస్తీ దావఖానాలు ఏర్పాటు చేశామని చెప్పారు. రాబోయే నెల రోజుల్లో జీవో నంబర్ 59 ద్వారా ఇళ్ల పట్టాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని, బీఆర్ఎస్ పార్టీని నిండు మనస్సుతో ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని హరీష్ రావు చెప్పారు. జిల్లాలో 830 మందికి జీవో నంబర్ 58 ద్వారా ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామని పేర్కొన్నారు. పేదల కోసం రాష్ట్రంలోని అత్యధికంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో 13 బస్తీ దవఖానాలను ఏర్పాటు చేశానని వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను,బీఆర్ఎస్‌ను నిండు మనస్సుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, టీఎస్ఎం ఐసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ ఫిరాయింపులపై చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నాడని రేవంత్ ఆరోపించారు. ఎమ్మెల్యేలను బెదిరించి, ప్రలోభాలకు గురి చేసి తన పార్టీలోకి చేర్చుకున్నడని విమర్శించారు. అ 2018లో బీఆర్ఎస్‌కు మెజార్టీ ఉన్నా కాంగ్రెస్ కు చెందిన 12 మంది ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురి చేసి కాంగ్రెస్ ను దెబ్బతీసే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై గళమెత్తకుండా ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని రేవంత్ ఆరోపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులపై సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పీకర్ పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి వాపోయారు. కేసీఆర్ 18 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో 12 మందిని తమవైపు తిప్పుకొని విలీనం చేసుకుంటే తమ అభ్యంతరాలను పట్టించుకోకుండా స్పీకర్ ఓకే చెప్పారని అన్నారు. అలా పార్టీ మారిన ఎమ్మెల్యేల్లో సబితకు మంత్రి పదవి, రేగా కాంతారావు, పైలెట్ రోహిత్ రెడ్డికి ఆర్థిక పదవులు కట్టబెట్టారని మండిపడ్డారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలంతా ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలు పొందారని రేవంత్ ఆరోపించారు. కాంగ్రెస్ లో గెలిచి బీఆర్ఎస్‌లోకి జంప్ అయిన 12 మంది ఎమ్మెల్యేలపై ఇన్నాళ్లకు తెలంగాణ పీసీసీ దృష్టి పెట్టింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, మల్లు రవి, మాజీ ఎమ్మెల్యే సంపత్ ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ ప్రలోభాలకే 12 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పార్టీ మారిన తర్వాత పొందిన లబ్ధి, ఆర్థిక పరమైన లావాదేవాలపై ఆధారాలతో కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది.

## 26 నుంచి రేవంత్ పాదయాత్రకు సన్నాహాలు

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే లక్ష్యంతో రేవంత్ రెడ్డి ఈ యాత్ర చేయనున్నారు. త్వరలోనే యాత్రకు సంబంధించిన రూట్‌మ్యాప్‌ను తెలంగాణ కాంగ్రెస్ ప్రకటించనుందని చెప్పారు. ఇటీవల మల్లిఖార్జున ఖర్గేతో జరిగిన భేటీలోనూ పాదయాత్రకు సంబంధించి రేవంత్ చర్చించినట్లు సమాచారం. అందుకు ఖర్గే కూడా సుముఖత వ్యక్తం చేశారని రేవంత్ వర్గం నాయకులు చెబుతున్నారు.

## చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

పెంచుకుంటున్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆ ఇద్దరు కుమార్తెలతో కలిసి ఆయన సుప్రీంకోర్టు కు వచ్చారు. పబ్లిక్ గ్యాలరీ నుంచి వారు కోర్టులోకి ప్రవేశించారు. ఆ తర్వాత వారు ఒకటో గదిలోని సీజేఐ కోర్ట్‌కు వెళ్ళారు. కోర్టు కార్యకలాపాలు ఏ విధంగా జరుగుతాయో వారికి ఆయన వివరించారు. జడ్జిలు ఎక్కడ కూర్చుంటారు? న్యాయవాదులు ఎక్కడి నుంచి వాదనలు వినిపిస్తారనే అంశాలను వివరించారు. అనంతరం ఆయన వారిద్దరినీ తన చాంబర్‌కు తీసుకెళ్ళారు.సుప్రీంకోర్టును చూడాలని ఉందని ప్రియాంక, మహి కోరడంతో జస్టిస్ చంద్రచూడ్ వారిని తీసుకొచ్చినట్లు తెలుస్తోంది.

## తెలంగాణలో కొత్త వేరియంట్

(మొదటి పేజీ తరువాయి)

కట్టడికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 60 యాక్టివ్ కేసులున్నాయి. అయితే ఈ వేరియంట్ కు భయపడాల్సిన పని లేదని, 99.5 శాతం రికవరీ రేట్ ఉందని ఆరోగ్య శాఖ తెలిపింది. దేశంలో మొదటి ఒమిక్రాన్ కేసు గుజరాత్ తో నమోదయింది. తర్వాత తెలంగాణ, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల్లోఈ వేరియంట్ కేసులు నమోదయ్యాయి. ఇప్పటివరకు గుజరాత్ లో 3, కర్ణాటక, రాజస్థాన్లో ఒక్కొక్క కేసు నమోదయ్యాయి. ఈ వేరియంట్ తో చైనా, యూఎస్ ఏ లో కేసుల సంఖ్య పెరుగుతుంది. ఒమిక్రాన్ ః‌ఖీ.1తో పోల్చితే ఈ వేరియంట్ 120 రెట్లు వేగంగా వ్యాపిచెందుతుందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు.

## తుది రాత పరీక్షకు 53.7% మంది

(మొదటి పేజీ తరువాయి)

**ఎస్సై సివిల్, ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుకు గట్టి పోటీ..**

తుది రాత పరీక్షలో వివిధ పోస్టులకు అభ్యర్థుల మధ్య గట్టిపోటీ ఉండనుంది. ఎస్సై సివిల్ పోస్టులు 554 ఉండగా తుది రాత పరీక్షకు 52,786 మంది బరిలో ఉన్నారు. అ లెక్కన ఒక్క పోస్టుకు 95 మంది పోటీ పడుతున్నారు. కానిస్టేబుల్ సివిల్ పోస్టులు 15,644 ఉండగా తుది రాత పరీక్షకు 90,488 మంది హాజరవ్వనున్నారు. అంటే ఒక్కో పోస్టుకు ఆరుగురు బరిలో ఉన్నట్లు లెక్క. ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టులకు కూడా పోటీ విపరీతంగా ఉంది. మొత్తం 614 పోస్టులకు 59,325 మంది తుది రాత పరీక్షకు హాజరవ్వనున్నారు. ఒక్కో పోస్టుకు సుమారు 96 మంది పోటీపడనున్నారు. ఎస్సై, కానిస్టేబుల్ స్థాయిలో ఆయా విభాగాల్లో ఇతర పోస్టులకు గట్టి పోటీ ఉండటంతో అభ్యర్థులు ఇప్పటికే తుది పరీక్షపై దృష్టి సారించారు. ఈ సారి ఎస్సై, కానిస్టేబుల్ స్థాయిలో ఆయా విభాగాల్లో పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారిలో ఉన్నతవిద్యావంతులు చాలామందే ఉన్నారు. ఎస్సై సివిల్ తుది రాత పరీక్షకు ఎంపికైన వారిలో పీజీ పూర్తి చేసిన వారు 5,281 మంది ఉన్నారు. కానిస్టేబుల్ సివిల్ విభాగంలో తుది రాత పరీక్షకు 90,488 మంది అర్హత సాధించగా వాళ్లలో డిగ్రీ చదివిన వారు 46,046 మంది ఉన్నారు. డిగ్రీ కంటే ఉన్నత చదువులు చదివినవారు 4,685 మంది ఉన్నారు. మరోపక్క, పోలీస్ నియామక ప్రక్రియ సజావుగా జరగడం లేదంటూ ఇప్పటికీ ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఎత్తు కొలిచేందుకు ఉపయోగించే పరికరాలు ఒక్కోసారి ఒక్కోరకంగా రికార్డు చేస్తున్నాయని పలువురు అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. కోర్టు ఉత్తర్వులు అమలు జరగడం లేదని మరికొందరు అంటున్నారు. కానీ, ఇవేవి పట్టించుకోని నియామక బోర్డు తన పని తాను చేసుకుపోతోంది.

## బిజెపి తీరు రాజ్యాంగ విరుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

వేయించేందుకు ప్రయత్నించారని కేజ్రివాల్ మండి పడ్డారు. ఉదయం ఎంసీడీ కొలువుదీరగానే ప్రిసైడింగ్ అధికారిగా ఆప్ ప్రతిపాదించిన



ముకేశ్ గోయెల్‌ను కాకుండా, మరో వ్యక్తిని ఎల్జీ నియమించారు. అనంతరం ప్రజలు ఎన్నుకున్న కౌన్సిలర్‌లను కాదని, ఎల్జీ నామినేట్ చేసిన కౌన్సిలర్‌లతో ముందుగా ప్రమాణస్వీకారం చేయించబోయారు. దాంతో ఆప్ కౌన్సిలర్‌లు గొడవకు దిగారు. ఈ సందర్భంగా రెండు వర్గాల మధ్య తోపులాట జరిగింది. దాంతో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడింది.

## వర్షకొండలో "ధీర" కార్యక్రమం

**ఇబ్రహీంపట్నం జనవరి 06 (ప్రజామంటలు):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వర్షకొండలో గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ



సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ%శా%. సమాజంలో మహిళలపై జరుగుచున్న భౌతిక, మానసిక పరమైన దాడులను గురించి వివరిస్తూ వాటిని ఎలా ధైర్యంగా ఎదుర్కోవాలో తెలపడం జరిగింది. ఫ్రెండ్లీ టీచర్ మమత విద్యార్థులకు జీవన నైపుణ్యాలను గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, కృష్ణ ప్రసాద్. మురళి, ఇమ్మానియేల్, లక్ష్మీ, భాగ్యలక్ష్మి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరుకై ఎమ్మెల్యేకు వినతి

**ఇబ్రహీంపట్నం జనవరి 06 (ప్రజామంటలు):** మండలంలోని వర్షకొండ గ్రామంలోని అతి పురాతన ఆలయం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తిరుమల తిరుపతి



దేవస్థానం నిధులు రూ. 10 లక్షలు మంజూరు చేయాలని, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు శుక్రవారం టిటిడి బోర్డు సభ్యులు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులతో మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర ఆలయానికి టీటీడీ నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంతుల శ్యామల తుకారం, ఎంపీటీసీ పొనుకంటి వెంకట్, ఉప సర్పంచ్ మంగిలి పెల్లి లక్ష్మణ్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దోమకొండ చిన్న రాజన్న,ఉపాధ్యక్షుడు జోగ ధనంజయ, బీఆర్ఎస్ నాయకులు మామిడి సురేష్ రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పుటకోక్కుల నరసయ్య, తూటుకూర్ల ప్రేమ్ కుమార్, చింతకుంట శ్రీనివాస్, తాండ్ర సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంక్రిమెంటల్ లెర్నింగ్ అప్రోచ్ ట్రైనింగ్

**గొల్లపల్లి జనవరి 06 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలములోని అంగన్వాడీ టీచర్స్ కి మరియు ఆశ కార్యకర్తలకు ఇంక్రిమెంటల్ లెర్నింగ్ అప్రోచ్ (ఐఎల్ఏ ) ట్రైనింగ్ రెడ్డి పంక్షన్ హాల్ లో నిర్వహించారు జరిగింది. ఇందులో భాగంగా ఐఎల్ఏ



11,12,13,14 మాడ్యుల్స్ కి సంబంధించి బలహీనమైన నవజాత శిశువుల సంరక్షణ - బలహీనమైన నవజాత శిశువులను గుర్తించడం, అదనపు ఆహారం సరైన సమయానికి మొదలు పెట్టడం, అతి తీవ్ర లోప పోషణను గుర్తించడం మరియు నివారించడం, అనారోగ్యంతో ఉన్న శిశువులకు ఆహారం ఎలా ఇవ్వాలి అనే 4 మాడ్యుల్స్ కి సంబంధించన అంశాలపైన 6, 7 రోజుల శిక్షణ కార్యక్రమం ఇట్టి శిక్షణ కార్యక్రమంలో ప్రాజెక్ట్ సిడీపీఓ నర్సింగరాణి, మండల ఐసీడీఎస్ సూపర్వైజర్ లు మమత, జ్యోతి, హెల్త్ సూపర్వైజర్ ద్వారక, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ లక్ష్మణ్, మండలంలో ఉన్న అంగన్వాడి టీచర్స్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



**జగిత్యాల రూరల్ మండలం హాబ్సిపూర్ గ్రామ గౌడ సంఘం, మున్నూరు కాపు సంఘం, మాదిగ, మాల కుల సంఘ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని కలిసి సంఘ భవనాలకు అదనపు నిధులు కేటాయించాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే. పాల్గొన్న మాజీ జెడ్పీటీసీ ఎల్లా రెడ్డి, సర్పంచ్ రాజేశ్వరరెడ్డి, తిరుపతి తదితరులు**



**జగిత్యాల పట్టణ ధరూర్ క్యాంప్ రామాలయ కమిటీ ఛైర్మెన్ బ్రహ్మాండబేరి నరేష్, పాలకవర్గం శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. పాల్గొన్న నాయకులు ఓద్ది రామ్మోహన్ రావు, శ్రీ పాల్ రెడ్డి, ఆనంద్ రావు, శివ కేసరి బాబు, రాము తదితరులు**

## చిగురుమామిడిలో చిత్రపటాలకు పాలాభిషేకం

**చిగురుమామిడి జనవరి 06 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండల కేంద్రంలో హుస్నాబాద్ అభివృద్ధి ప్రదాత గౌరవనీయులు ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తా వద్ద మిడ్ మానేరు



ఎడమ కాలువ ద్వారా సైదాపూర్ మండలం చిగురుమామిడి మండలాలకు నీటిని విడుదల చేసిన సందర్భంగా మండలంలోని రైతులందరూ సంతోషంతో హర్షం వ్యక్తం చేస్తూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చేసిన గౌరవ ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి మరియు జెడ్పిటిసి గీకు రవీందర్ హాజరై మండలంలోని రైతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి మరియు పౌరసరపరాల శాఖ మంత్రివర్యులు గంగుల కమలాకర్ కి హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత వొడితల సతీష్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సభ్యులు సాంబారి కొమురయ్య మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ కృష్ణమాచారి సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జక్కుల రవీందర్ సర్పంచులు బెజ్జంకి లక్ష్మణ్ బోయిని శ్రీనివాస్ సన్నిల వెంకటేశం ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి మల్లేశం టిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మంకు శ్రీనివాస్ రెడ్డి మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు మండల రైతు సంఘం అధ్యక్షులు కొమ్మెర భూపతిరెడ్డి రైతు కోఆర్డినేటర్ చాడ వేణుమాధవ్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షులు హనుమాన్ల సత్యనారాయణ విద్యార్థి విభాగం అధ్యక్షులు బోయిన మనోజ్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు లోకిన నరేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే సిరాజ్ పాష, పిల్లి వేణు, సీనియర్ నాయకులు పిట్టల శ్రీనివాస్, మహంకాళి కొమురయ్య, నాగలి రాజిరెడ్డి, నల్లాల రాజేందర్ రెడ్డి, కంది నాగరాజు, పిల్లి యాదగిరి, గూళ్ళ బాలయ్య, గూళ్ళ కొమురయ్య, కాశవేణి శీను, సుద్దాల రవి, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నినాదంగా మారిన యావర్ రోడ్డు విస్తరణ

### విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని బిజెపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**జగిత్యాల జనవరి 06 (ప్రజామంటలు)** యావర్ రోడ్డు విస్తరణ నినాదం కేవలం ఎన్నికల హామీ గానే మారిపోయిందని, రోడ్డు వెడల్పు లేక ఎంతోమంది రోడ్డు ప్రమాదాలకు గురై మృతి చెందుతున్న అధికార పార్టీ నాయకులు పట్టించుకోవడంలేదని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ముదిగంటి రవీందర్ రెడ్డి ఆరోపించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ యావర్ రోడ్డు విస్తరణను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో తాసిల్ చౌరస్తా నుండి కొత్త బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిగంటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే యావర్ రోడ్డు విస్తరణ పనులను వెంటనే చేపడతామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే రోడ్డు విస్తరణ పనులను చేపట్టకుండా ముఖం చాటేస్తున్నారని విమర్శించారు. కేవలం ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నచోటే తూతూ మంత్రంగా విస్తరణ చేపట్టి చేతులు దులుపుకున్నారని అన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా ఆస్తులు కోల్పోయిన వారికి తగిన నష్టపరిహారం చెల్లించాలని కోరారు. యావర్ రోడ్డు విస్తరణ పనులను చేపట్టనట్లయితే బిజెపి ఆధ్వర్యంలో రాబోయే




రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుర్రం రాము, బిజెపి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు, నాయకులు అక్కినపల్లి కాశీనాథం, సుగుణాకర్ రావు, చీటీ శేఖర్రావు, జనార్దన్ రెడ్డి, బిట్టు, జ్ఞానేశ్వర్, సతీష్, భిక్షపతి, సురేష్, రాజు కుమార్, మొర్రి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### డీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన

## జిల్లా విద్యాశాఖాధికారి జగన్ మోహన్ రెడ్డి

**జగిత్యాల జనవరి 06 ( ప్రజామంటలు):** డెమొక్రెటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఒక క్రమశిక్షణ గల సంఘమని జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో డీటీఎఫ్ రూపొందించిన నూతన సంవత్సర%శీ% డైరీ, క్యాలెండర్ ను డిఈఓ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఈఓ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలకోసం నిరంతరం పాటుపడుతుందని, దాంతో పాటు విద్యా రంగం అభివృద్ధికి డీటీఎఫ్ నాయకులు కృషి చేయాలని సూచించారు. డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్యామ్, జిల్లా అధ్యక్షులు ఎన్నం రాం రెడ్డి లు మాట్లాడుతూ.... తెలంగాణలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పదోన్నతులు, బదిలీల్లో జాప్యం వల్ల ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. పరస్పర బదిలీల కోసం దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులకు మరో అవకాశం ఇవ్వాలని కోరారు. పదవ తరగతి పరీక్షల విధానంలో మార్పులు, చేర్పులు చేస్తూ సవరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల, విద్యా రంగ అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని శ్యామ్, రాంరెడ్డిలు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ నాయకులు నరేందర్, రవీందర్ రెడ్డి,




ఏనుగు మల్లారెడ్డి, మురళి, నీలం సంపత్, మొగిలి, గంగరాజాం, అబ్దుల్ రజాక్, రవీందర్ రెడ్డి, రాజేందర్, రాజ్ కుమార్, హరికృష్ణ, సాగర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మ గర్జన విజయవంతం చేద్దాం

### అధ్యక్షులు వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ

**హైదరాబాద్ జనవరి 06 (ప్రజామంటలు):** బ్రహ్మ గర్జన తొలి విజయం. పెద్దల మాజీ మంత్రి వేణుగోపాలచారి కి నీటి పారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మెన్ పదవి వరించడం మన బ్రహ్మ గర్జన తొలివిజయంగా మనం భావిస్తున్నాము. ఐదు లక్షల మందితో నిర్వహించ తల పెట్టిన బ్రహ్మ గర్జన విస్తృత ప్రచారం జరగడం వల్ల మళ్లీ బ్రాహ్మణులకు రాజకీయంగా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అనివార్యత ని క్రియేట్ చేయగలిగాము. బ్రహ్మగర్జన కార్యక్రమంలో మన వాళ్ళు పెద్ద ఎత్తున పాల్గొనడం ద్వారా ప్రభుత్వం పైన,ఇతర రాజకీయ పార్టీల పైన ఒత్తిడి పెంచడం ద్వారా మన ఇతర హక్కులను కూడా సాధించుకోవడానికి ఆస్కారం వుంటుంది. కావున ఈ సందర్భంగా నా విజ్ఞప్తి ఏంటంటే ప్రతీ ఒక్కరు బ్రహ్మగర్జన గురించి మీకు తెలిసిన వారితో చర్చించండి. సామాజిక మాధ్యమాలలో మీ మద్దతును మీ పోస్ట్ ల ద్వారా వెలిబుచ్చండి. అందరి మద్దతు పెరగడం ద్వారా మెరుగైన ఫలితాలు సత్వరం రాబట్టుకునే అవకాశాలు మన చేతిలోనే



ఉన్నాయి. మన ప్రయత్నాలను కొనసాగిద్దాం. మన బ్రాహ్మణుల అభ్యున్నతికై కృషి చేద్దామని బ్రహ్మగర్జన స్వచ్ఛంద సంస్థ ఛైర్మెన్ వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ తెలిపారు.

**జగిత్యాల జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారుల (ఎంపి డిఓ ల) 2023 వ సంవత్సరం డైరీ మరియు క్యాలెండర్ ను ఆవిష్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. పాల్గొన్న జెడ్పీ సీఈవో రామానుజన్ చార్యులు, ఎంపీడీఓ ల జిల్లా అధ్యక్షుడు నవీన్ కుమార్ సెక్రటరీ పుల్లయ్య , ఎంపిడిఒ లు మరియు జెడ్పీ సిబ్బంది**



### పారదర్శకంగా

## డబుల్ బెడ్రూమ్ ఎంపిక జరగాలి

### జనసేన నియోజకవర్గ కోఆర్డినేటర్ జనార్దన్

**జగిత్యాల జనవరి 06 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ పరిధిలోని అర్హులైన నిరుపేదలను డబుల్ బెడ్రూమ్ ఇండ్ల ఎంపికలో పారదర్శకతను పాటించి పేదలకు లబ్ది చేకూర్చాలని జనసేన జగిత్యాల



నియోజకవర్గ కోఆర్డినేటర్ బెక్కం జనార్దన్ అధికారులను కోరారు. శుక్రవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ప్రకటన విడుదల చేశారు. జగిత్యాల పట్టణ పరిధిలోని అర్హులైన నిరుపేదలను డబుల్ ఇండ్ల పతకంలో ఎంపిక చేయాలన్నారు. ప్రజల్లో నెలకొన్న అనుమానాలను తొలగించేందుకు పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులను జనార్దన్ కోరారు. ఈ కార్యక్రమంలో జన సేన పార్టీ కార్యకర్తలు గొడిసెల బాలు గౌడ్, బొల్లి రాము, బొల్లి లక్ష్మన్, కిరణ్ సింగ్, హుస్సేన్, దరూరి వంశీ, మల్లికార్జున్, శివకుమార్, గౌతం, దరి, సుధీర్, బాలే నరేష్, రాజు, శ్రీధర్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

### అబ్బాస్ తైక్వాండో అకాడమి

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**జనగామ జనవరి 06 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలో ఎంతో మంది విద్యార్థులకు కరాటే, తైక్వాండో శిక్షణ ఇస్తూ విద్యార్థుల



మానసిక, శారీరక ఎదుగదలకు కృషి చేస్తున్న మాస్టర్ అబ్బాస్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న అబ్బాస్ తైక్వాండో అకాడమి 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ను జనగామ జిల్లా ఎం.పి.పి. ల ఫోరం జిల్లా అధ్యక్షులు, లింగాల గణపురం ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, కెఎస్ ఎఫ్ చైర్మన్ డా. సుల్తాన్ రాజా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అబ్బాస్, మంగళంపల్లి రాజు, గన్ను కార్తిక్, తుంగ కౌశిక్, దరవత్ రమేష్, నవీన్ పాల్గొన్నారు.

### జనగామ అమ్మ ఫౌండేషన్

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**జనగామ జనవరి 06 (ప్రజామంటలు):** మామిడాల శైలజ పుట్టినరోజున రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానం. జనగామ



అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా జనసేన పార్టీ వీర మహిళ మల్యాల హేమా దేవి, జనసేన జనగామ యువ నాయకులు అంబాల శివనాథ్ గౌడ్, అంజి, బన్నీ, అభి తేజ, నవీన్, అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి బింగి నరసింహులు కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు.

### బీ.ఆర్.ఎస్. నేత అక్బర్

## మృతి పట్ల మంత్రి సంతాపం

**సికింద్రాబాద్ జనవరి 06 (ప్రజామంటలు):** అనారోగ్యంతో కన్నుమూసిన బన్సీలాల్ పేట్ డివిజన్ బీ.ఆర్.ఎస్. మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అక్బర్ మృతి పట్ల రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రగాఢ సంతాపం తెలిపారు. శుక్రవారం ఉదయం బోయిగూడ రైల్ కళారంగ్ బస్తీ లోని నివాసానికి వెళ్లి అక్బర్ మృతదేహానికి నివాళు లు అర్పించారు. అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన వెంట బీ.ఆర్.ఎస్. నాయకులు ఉన్నారు.



## డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**భీమదేవరపల్లి జనవరి 06 (ప్రజామంటలు):** డిటిఎఫ్ భీమదేవరపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం నూతన డైరీ, క్యాలెండర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.



శ్రీనివాస రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు డి.రమేష్, ఎఫ్.ఎల్.ఎన్. మండల నోడల్ అధికారి ఎం. సునీతరాణి, భీమదేవరపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి. ప్రభాకర్, గట్లనర్సింగపూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం. కుమారస్వామి, డిటిఎఫ్ మండల అధ్యక్షులు ఎల్లయ్య, రామచంద్రమూర్తి తో పాటు సీఆర్పీలు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి ప్రణాళికలతో సాగాలి!



ఆజాదీకా అమృత్ మహోత్సవ్.. అన్న నినాదాలు తప్ప గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బాగుచేసే కార్యక్రమాలు అమలు కావడం లేదు. నేలవిడిచి సాము చేసే పథకాలతో దేశం ఆర్థికంగా కుంగిపోతోంది. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకుని..సమీక్షించే తీరిక పాలకులకు ఉండడం లేదు. గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా సర్పంచ్‌ను బాధ్యులను చేసేలా కార్యక్రమాల అమలు జరగడం లేదు. అన్నీ సచివాలయం నుంచి సిఎం పర్యవేక్షణలో జరగడం గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. సర్పంచ్ లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం అందిస్తుంది. గ్రామాలకు నేరుగా నిధులు విడుదల చేస్తున్నా అవి వారికి చేరడం లేదు. ఆర్థికంగా పంచాయి తీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పారిశుద్య కార్యక్రమాలు మొదలు ఇతరత్రా కార్యక్రామలు బలంగా ముందుకు సాగడం లేదు. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగత మైన శ్రద్ధకు సంబంధించినదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. ఇప్పటికీ ఆరుబయట మల విసర్జన అన్నది అలవాటుగా కొనసాగుతోంది. నిత్యం టీవీల్లో పేపర్లలో ప్రకటనల ద్వారా ప్రజల్లో చైతన్యానికి కృషి చేస్తున్నా వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు పూర్తి కావడం లేదు. కరోనా లాంటి వైరస్‌లు విజృంభించి అనారోగ్యాల బారిన పడుతున్నా ..ఇందుకు అపరిశుభ్రతే కారణమని ప్రజలు అని గ్రహించడం లేదు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. దేశం బలపడాలంటే గ్రామాలు బలపడాలి. గ్రామాలు ఆర్థికంగా వృద్ధి చెందాలి. వ్యవసాయం బలపడాలి. అన్నదాతలు ఆర్థికంగా బలపడితేనే అనుబంధ రంగాలు పెరుగుతాయి. అయితే వ్యవసాయికంగా మనం పంటల ఉత్పత్తిలో చూపిస్తున్న శ్రద్ద వ్యవసాయ అనుబంధరంగాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో అన్ని విధాలుగా మనమంతా అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ ఒక్క సూత్రాన్ని పాటిస్తే పంట ఉత్పత్తులతో పాటు..నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడమే గాకుండా...గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడగలం. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగడం లేదు. ముగురు నీరు ఎక్కడపడితే అక్కడ వచ్చి చేరుతోంది. నిజానికి కార్యక్రమాల్లో ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. అయితే స్వచ్ఛ భారత్ ప్రకటించిన తరవాత దేశంలో కొంత మార్పు గోచరిస్తోంది. ప్రధానంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం తొలిసారిగా ఆర్థిక చేయూత ఇవ్వడం ద్వారా గ్రామాల్లో మార్పు కనిపిస్తోంది. అయితే ఇప్పటికీ పూర్తి స్థాయిలో దీని కార్యక్రమం సాగడం లేదు. ఆరుబయట మలవిసర్జన కారణంగా మనదేశంలో అనారోగ్యకర వాతావరణం ఎక్కువే. అలాగే వ్యాధుల సంక్రమణ, అంటువ్యాధుల వ్యాప్తి కూడా ఎక్కువే. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల కారణంగా గ్రామాల్లో జోరుగా దీనిపై శ్రద్ద పెడుతున్నా లక్ష్యాన్ని మాత్రం సాధించడం లేదు. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తా చెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవ డంతో పల్లెల్లో పారిశుద్ధ్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వ మే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లు తున్నాయి. తాజాగా కరోనా ఇంకా విజృంభించడానికి పరిశుభ్రతా లోపం కూడా కారణంగా చూడాలి. కరోనాలాంటి వైరస్‌లను అరికట్టాలంటే పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు, పొలం ప్రాంతాలు, గ్రామ శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తు న్నాయి. వ్యక్తిగత మరుగుదొడ్లకు 12వేల ఆర్థిక సాయం అందిస్తున్నా గ్రామాల్లో ప్రజలు వెంటనే మరుగ దొడ్లు నిర్మించు కునేందుకు ముందుకు రావడం లేదు. దీనికి ప్రజలతో పాటు ప్రభుత్వాల వైఫల్యం కూడా ఉంది. గ్రామాలను యూనిట్‌గా చేసి సర్పంచ్‌లకు బాధ్యత అప్పగించి ఉంటే ఇది వందశాతం సక్సెస్ అయ్యి ఉండేది. కానీ గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్‌లను బాధ్యులను చేయడం లేదు. అందుకే వ్యక్తిగత మరుగుదొడ్ల పథకంతో పాటు.. పారిశుద్య పనులు ముందుకు సాగడం లేదు. ఇకపోతే అనేక పథకాలకు ఆర్థిక చేయూత నిచ్చినా గ్రామాల్లో ప్రజల్లో పెద్దగా స్పందన రావడం లేదు. సర్పంచ్‌లకు బాధ్యతలు అప్పగించి గ్రామకమిటీ ద్వారా ఈ వ్యవహారం నడిపించివుంటే బాగుండేది. ఈ విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలం అయినట్లే. ఒక్క మురుగుదొడ్డి నిర్మించుకోవడానికి సవాలక్ష కారణాలు ఉంటున్నాయి. అధికారుల నిర్లిప్తత కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. వ్యక్తిగత మరగుదొడ్లు నిర్మించు కోకుంటే ప్రభుత్వ పథకాల అమలు నిలిపి వేస్తామని హెచ్చరించడం మొదలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలతో ప్రచారం సాగుతున్నట్లుగానే కరోనా తదితర వ్యాధులపైనా చైతన్యం తీసుకుని రావాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## మంచి రైతు

ఒక రాజుగారు యుద్ధం అయిపోయాక తన సైన్యంతో తిరిగి రాజధానికి వెళ్తుంటే, తెచ్చుకున్న ఆహార పదార్థాలు, భోజన సామగ్రి అయిపోయాయి. యుద్ధంలో అలిసి పోయిన సైనికులు ఆకలి తట్టుకునే పరిస్థితిలో లేరు.

రాజుగారు ఈ విషయం గ్రహించి కొంత మంది భటులను దగ్గర ఉన్న ఊళ్లోకి వెళ్లి, ఏదైనా పొలం లోంచి ధాన్యం, కూరలు తీసుకు రమ్మని ఆదేశించారు.



భటులకు విషయం సగం అర్థమైంది, సగం అర్థం కాలేదు. రాజు గారు ధాన్యం, కూరలు బలవంతంగా తీసుకో మన్నారని భటులు అపోహ పడ్డారు. అప్పటి దాక యుద్ధం చేసి వచ్చిన వారికి అంత కన్నా ఏమి తోచుతుంది!

ఊళ్లోకి వెళ్లి కనిపించిన మొదటి రైతుని "ఈ ఊళ్ళో అన్నిటి కన్నా మంచి పొలం యేది?" అని అడిగారు. ఆ రైతు వాళ్ళను తీసుకుని వెళ్లి ఒక మంచి పొలం చూపించాడు.పొలం పెద్దగా వుంది. వరి, కూరలు, పళ్ళ చెట్లు,కొబ్బరి కాయలు, అన్నీ వున్నాయి.

వెంటనే భటులు పొలంలోని ధాన్యం పంటకోత మొదలెట్టారు. చూసి హడలి పోయిన రైతు "ఇక్కడ వద్దు! ఇక్కడ వద్దు! నేను వేరే చోటు చూపిస్తాను!" అన్నాడు.

భటులను మరో పొలం లోకి తీసుకుని వెళ్ళాడు. ఈ పొలం అంత పెద్దగా లేదు కాని ఇందులోను భటుల అవసరానికి తగ్గవి అన్నీ వున్నాయి.

భటులు కావాల్సిన వన్నీ తీసుకుని, ఆ రైతుని "ఈ పొలంలోకి ఎందుకు తీసుకుని వచ్చావు?" అని అడిగారు.

రైతు, "మీకు ముందు చూపించిన పొలం నాది కాదు, వేరే వారిది. నా మూలంగా వారికి నష్టం రావడం నాకు ఇష్టం లేదు. ఈ పొలం నాది. ఇందులోంచి మీకు ఏదైనా ఇచ్చే హక్కు నాకు వుంది" అని సమాధానం చెప్పాడు.

రైతు మంచితనం భటులను ఆకట్టుకుంది. ఈ విషయం రాజుగారికి కూడా చెప్పారు. రాజు గారు "భటులను ఆదేశించినప్పుడు కొంచం వివరంగా చెప్పాల్సింది," అనుకున్నారు.

ఆ రైతుని పిలిపించి, అతని మంచితనాన్ని మెచ్చుకుని, నష్ట పరిహారం చెల్లించి,ఆ పైన మంచి బహుమానం కూడా ఇచ్చి సత్కరించారు.


– ఇన్యారం వైష్ణవి, 8వ తరగతి
జడ్.పి.హెచ్.ఎస్ ఇందిరానగర్ ,సిద్దిపేట జిల్లా
79959 91037


# జైపూర్ కృత్రిమ కాలు సృష్టికర్త సేథీ

## జనవరి 7...ప్రమోద్ కరణ్ సేథీ వర్ధంతి

తెలుగు చలన చిత్ర రంగంలో ఒక మరుపురాని అద్భుత చిత్రరాజం మయూరి. ఆ రోజుల్లో ఆ సినిమా ఒక సంచలనం. సింగీతం శ్రీనివాస రావు దర్శకత్వంలో ఉషాకిరణ్ మూవీస్ పతాకంపై రామోజీరావు నిర్మించగా, 1985లో విడుదల చేసిన చిత్రం. నర్తకియైన సుధా చంద్రన్ నిజ జీవితం ఆధారంగా సహజత్వం ఉట్టిపడేలా తీసిన చిత్రం. ప్రమాదం కారణంగా ఒక కాలు కోల్పోయిన స్థితిలో, నిరాశ నిస్పృహలకు లోను కాకుండా కృత్రిమ కాలు అమర్చుకుని, కష్ట పడి సాధన చేసి, కృత్రిమ కాలు తోనే నాట్య ప్రదర్శనలు ఇచ్చి అసాధ్యాన్ని



సుసాధ్యం చేసిన నాట్య మయూరి జీవితమే ఆ సినిమా కథ నేపథ్యం. ఆ నర్తకే సుధా చంద్రన్. ఆమె జీవిత నేపద్యమే మయూరి సినిమా కథా వస్తువు. ఆ సినిమాలో మయూరి పాత్ర పోషించింది స్వయాన సుధా చంద్రన్ కావడమే విశేషం. సుధాచంద్రన్ జైపూర్ వెళ్ళి కృత్రిమ కాలును అమర్చు కోవడాన్ని మయూరి సినిమాలో చూస్తాం. ఆ కృత్రిమ పాదం, కాలు రూపకర్త ఎవరో చాలా మందికి తెలియదు. ఆయనే... కాళ్ళు కోల్పోయిన ఎందరికో, కృత్రిమ కాళ్ళు అమర్చి వారి జీవితాలలో వెలుగులు నింపిన, దేశం గర్వించ దగిన ప్రముఖ శస్త్ర వైద్యుడు పి.కె.సేథీగా పేరెన్నిక గన్న ప్రమోద్ కరణ్ సేథీ.

ప్రమోద్ కరణ్ సేథీ (నవంబర్ 28, 1927 – జనవరి 7, 2007) భారతీయ శస్త్ర వైద్యుడు, జైపూర్ కృత్రిమ పాదం (జైపూర్ ఫూట్) సృష్టికర్త. 1927, నవంబర్ 28 న ఉత్తర ప్రదేశ్ లోని వారణాసిలో జన్మించాడు. కాళ్ళు కోల్పోయిన అనేక మందికి కృత్రిమ కాలు అమర్చి ఎందరికో నడక నేర్పిన సేథీ గిన్నిస్ బుక్ రికార్డులో కూడా నమోదు కా బడి, ప్రశంసాపత్రం అందుకున్నాడు. 1981లో సామా జిక సేవా రంగంలో ఆసియా లోనే అత్యుత్తమమైన మెగ్సేసే అవార్డు కూడా అయన పొందాడు. భారత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తిం చి పద్మశ్రీ పురస్కారంతో సత్కరిం చింది. పుట్టుకతోనే కాలు లేకుండా జన్మించిన వికలాంగులకు, విధి వంచితులై, ఎన్నో రకాలుగా కాళ్ళు కోల్పోయిన వారికి, ఎందరో సైనికు లకు, దాడుల్లో గాయపడిన అమా యకులకు ఇలా ఎందరికో, అంగ వైకల్యం కలుగ కుండా, తిరిగి నడక నేర్పాడు, జీవితాలలో వెలుగు ప్రసాదించాడు సేథీ.

ఎముకల వైద్య నిపుణుడైన సేథీ 1969లో పరిచితుడైన, నిరక్షరాస్యుడైన చేతివృత్తి నిపుణుడు రామచంద్ర శర్మతో కలిసి జైపూర్ పాదాన్ని తయారు చేశాడు. కొత్త ఆవిష్కరణకు తెర లేపాడు. అంతకు ముందు, జైపూర్ పాదం తయారు చేయడానికి ముందు కృత్రిమ కాలు అమర్చు కోవాలంటే ఖర్చు ఎక్కువగా అయ్యేది. దీన్ని దృష్టిలో పెట్టుకొని సేథీ... రబ్బరు, చెక్క, అల్యూమినియంతో కృత్రిమ పాదం తయారుచేసి తక్కువ ధరలో సామాన్యులకు అందు బాటులో ఉండేలా కృషి చేశాడు. 1975 వరకు కూడా ఈ కృత్రిమ పాదాన్ని అమర్చుకున్న వారు చాలా తక్కువే. అఫ్ఘనిస్తాన్ యుద్ధం తరువాత జైపూర్ ఫుట్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. ఈ యుద్ధంలో సోవియట్ యూనియన్ (ప్రస్తుత రష్యా) అమర్చిన మందు పాతరల వల్ల కాళ్ళు కోల్పోయిన అనేక మందికి అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థ జైపూర్ ఫుట్‌లను అమ ర్చింది. కార్గిల్ యుద్ధంలో కాళు ్ళ కోల్పోయిన అనేక సైనికులు కూడా జైపూర్ పాదాలనే అమర్చు కున్నారు. ప్రముఖ నటి సుధా చంద్రన్ కూడా జైపూర్ ఫుట్‌నే అమర్చుకొని మయూరి చిత్రంలో నటించి పలువురి ప్రశంసలు అందుకొన్న విషయం తెలిసిందే.

ప్రమోద్ కరణ్ సేథీ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో సత్కరించగా, అత్య ధికులకు కృత్రిమ అవయవం అమర్చినందులకు సేథీ పేరును గిన్నిస్ బుక్ లో రికార్డు చేశారు. ఆసియాలోనే అత్యుత్తమమైన మెగ్సేసే అవార్డు కూడా సేథీని వరించింది.

డాక్టర్ బిసి రాయ్ అవార్డు ప్రముఖ వైద్య ఉపాధ్యాయుడిగా, 1979, పద్మశ్రీ – ప్రభుత్వం ఆఫ్ ఇండియా 1981, మాగ్సేసే అవార్డు – మనీలా, 1981, సైంటిఫిక్ అచీవ్‌మెంట్ కోసం గిన్నిస్ అవార్డు, 1982, గౌరవ D.Sc. (రాజస్థాన్ విశ్వ విద్యా లయం) 1982, అత్యుత్తమ వైద్య పరిశోధనలకు ఆర్.డి.బిర్లా అవార్డు,1984, నాడ్ జాన్సెన్ లెక్చర్ అండ్ మెడల్ వరల్డ్ కాంగ్రెస్ ఆన్ ప్రోస్తేటిక్స్ అండ్ ఆర్థోయిటిక్స్, కోబ్, జపాన్ 1989, డాక్టర్ బిసి రాయ్ నేషనల్ అవార్డు ఆఫ్ ది ఇమినెంట్ మెడికల్ మ్యాన్ ఆఫ్ ది ఇయర్ న్యూ ఢిల్లీ 1989, డాక్టర్ బి. ముఖోపాధ్యాయ ఓరేషన్ ఆర్థో పెడిక్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ – బరోడా 1998, గౌరవ ఫెలోషిప్, ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ 1999, ప్రపంచ అండర్స్టాండింగ్ మరియు శాంతికి రోటరీ అంతర్జాతీయ అవార్డు శాన్ ఆంటోనియో, యుఎస్ఎ 2001, 20వ శతాబ్దంలో అత్యుత్తమ పరిశోధనా శాస్త్రవేత్తకు అవార్డు – ఆర్థోపెడిక్ రీసెర్చ్ అండ్ ఎడ్యు కేషన్ ఫౌండేషన్ – పాట్నా 2002, నేషనల్ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఇండియా – 2004, లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు ఆఫ్ ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్, డిసెంబర్ 2004 తదితర ఎన్నో అవార్డులను ఆయనను వరించాయి.కాళ్ళు కోల్పోయిన ఎందరికో కృత్రిమ కాళ్ళు అమర్చి వారి జీవితాలలో వెలుగులు నింపిన సేథీ 2007, జనవరి 7న జైపూర్‌లో మరణించారు.




-ఆర్కె సంగనభట్ల
9440595494


# గ్రామాలకు నేరుగా నిధులు అందాల్సిందే

## సర్పంచ్‌ల బాధ్యతను పెంచాలి : ఉపాధిహామీని గ్రామాలకు జోడించాలి

**హైదరాబాద్,జనవరి6:** పంచాయితీరాజ్ చట్టాన్ని బలోపేతం చేసేదిశగా మార్పులు చేసామంటున్న తెలంగాణ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం, వచ్చిన నిధులను పక్కదారి పట్టించడం వంటి చర్యలు సరికాదు. దీనిపై ఆందోళనలు సాగుతున్నా ప్రభుత్వంలో ఉన్న వారు సమాధానం చెప్పడం లేదు. దీంతో అనుమానాలు బలపడుతున్నాయి. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా పంచాయితీల నిధులను దారిమళ్లించారని



ఆరోపించారు. ఇలాంటి చర్యల ద్వారా పంచాయితీల బలోపేతం అన్నది సాధ్యం కాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నా గ్రామాల్లో సర్పంచ్‌లు ఆందోళనకు దిగడం వెనక ఉన్న మతలబు ఏమిటో చెప్పాలి. గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్‌లకు విధులు,నిధులు ఇస్తేనే అభివృద్ధి సాధ్యమని ప్రకటించిన నేతలే ఇప్పుడు అడ్డుపడడం సరికాదు. గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యక్రమాలను రూపొందించుకునే వెసలుబాటు సర్పంచ్‌లకు ఉండాలి. అప్పుడే పన్నుల వసూళ్లు మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్‌లను చట్టబద్దంగా శిక్షించేలా చట్టం రూపొందించారు. అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామీలో పారిశుద్ధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామాల పరిధిలో అన్నీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగేలా చట్టసవరణ జరగాలి. గ్రామాల్లో జరిగే ప్రతి పని పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలపడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతా యంటున్నారు. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థికభారం తగ్గుతుంది. పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకుకోవాలన్న సర్కార్ నిర్ణయంతో గ్రామాల్లో పారిశుద్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశుధ్యాన్ని జోడించడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఉపాధి హామీ పనుల్ని విస్తృతం చేయాలని, అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను ఉపాధి కూలీలతో నిర్వహించాలని కోరుతున్నారు. ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల్లో మార్పు రానుంది. వాస్తవానికి పంచాయతీలకు లభించే సాధారణ నిధుల నుంచి 30 శాతం వరకు పారిశుద్యానికి ఖర్చు చేయాలనే నిబంధన గతంలో ఉండేది. తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. అంటే పంచాయతీకి వస్తున్న ఆదాయంలో సగం పారిశుద్యానికే వెచ్చిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదు. కొత్తగా ఉపాధి కూలీలను పారిశుద్ధ్య పనుల్లోకి తీసుకుంటే గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త నిల్వలను తరలించే వీలుంటుంది. పంచాయతీ పారిశుద్ధ్య పనులనూ పథకం పరిధిలోకి తీసుకొచ్చేందుకు అధికారులు నిర్ణయం తీసుకోవడంతో కూలీలకు వంద రోజులు సమృద్ధిగా పనులు కల్పించవచ్చని ఉపాధి సిబ్బంది చెబుతున్నారు.

# కాంగ్రెస్,బిజెపి పాలిత రాష్ట్రాల్లో 24గంటల కరెంట్ అమలు చేయాలి

ఎన్నికల హామీలో లేని అనేక సంక్షేమ పథకాలు, అందిస్తున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. సమైక్య రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగానికి 24గంటల ఉచిత కరంటు



అందించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని 24గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం అని అన్నారు. గత వారం రోజులుగా రైతుబంధ జమ అవుతుంటే కనిపించడం లేదా అని అన్నారు. రైతులను కదిలిస్తే ప్రభుత్వ చిత్తశుద్ధి తెలిసి వస్తుందని అన్నారు. 24 గంటల కరెంట్, రైతుబంధు బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు రైతాంగానికి 24గంటల ఉచిత కరంటు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రైతుల కళ్లలో వెలుగులు చూడాలన్నాదే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. తెలంగాణ ఏర్పడితే కరంటు కష్టాలు ఏర్పడుతాయన్న ఆంధ్ర పాలకుల విమర్శలకు దీటుగా 24గంటల ఉచిత కరంటు ఇస్తున్నామన్నారు. పాలకుర్తి నియోజక వర్గంలో రైతాంగానికి కరంటు సమస్య తలెత్తకుండా సబ్‌స్టేషన్లు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. మరిన్ని నూతన సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు కూడా ప్రాతిపాదనలు పంపినట్లు చెప్పారు. పారిశ్రామిక, విద్య, వైద్యం వంటి అన్నిరంగాల అభివృద్ధికి ప్రణాళిక తయారవుతోందని పేర్కొన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధిపై బిజెపి నేతలు చేస్తున్న విమర్శలను ఖండించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రైతుబంధు,రైతుబీమా, నిరంతర విద్యుత్ పథకాలతో తెలంగాణలో రైతులకు తిరుగులేకుండా పోయిందని అన్నారు. ఈ పథకాలతో తెలంగాణలో బిజెపి,కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ లేకుండా పోవడంతో నానాయాగీ చేస్తున్నారని అన్నారు. రైతు సంక్షేమానికి ముఖ్య మంత్రి కేసీఆర్ అధిక నిధులు వెచ్చిస్తున్నారన్నారు. గతంలో ఇలా కార్యక్రమాలు జరిగిన దాఖలాలు లేవన్నారు. కాంగ్రెస్ పదేళ్ల పాలనలో ఎన్నడూ ఇలా చేయలేదన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్నారని తెలిపారు. సాగునీరు కోసం బస్వాపూర్, గంధమల్ల రిజర్వాయర్లు నిర్మాణం కాబోతున్నాయన్నారు. సబ్బండ కులాల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నారన్నారు. గొల్ల కుర్మలు ఆర్థికంగా ఎదుగాలన్న సంకల్పంతో సబ్సిడీపై గొర్రెలు, ఏడాది పాటు ఉచిత దాణాను అందిస్తున్నారన్నారు. గీత కార్మికులు, మత్స్య కార్మికులు, చేనేత కార్మికులకు రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నారన్నారు. ఈ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో కాంగ్రెస్ పార్టీకి చెందిన అనేకులు టిఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు.

# ఉత్తరం మాధుర్యమే వేరు!

ఉత్తరాల్లో ఉండే మజాయే వేరు. స్మార్ట్ ఫోన్లు వచ్చాక దాని మాధుర్యం పోయింది. వాట్సాప్‌లలో కూడా ఇలాంటి మాధుర్యం లేదు. కోడ్ భాషలో మాట్లాడుకోవడాలు, కేవలం ఫార్వార్డ్‌లకుమాత్రమే మనం పరిమితం అయ్యాం.గతంలో ఎంతో అందంగా, ఉత్తరాలు రాస్తే పదికాలాల



పాటుచదువుకునే వారం . పెద్దలకు 'మహారాజశ్రీ' అనే పదం వాడేవారు. పిన్నలకు 'ప్రియమైన' లేక 'చిరంజీవి' పదాలు వాడే వారు.స్త్రీలకు పెద్దవాళ్ళైతే' లక్ష్మి సమానురాలగు' పదాలు వాడేవారు. మరీ పెద్దవార లకైతే 'గంగాభాగీరథీ సమానురాలగు' అనే పదాలు వాడేవారు.ఆ రోజుల్లో పోస్టుకార్డులు ఎక్కువగా వాడేవారు.ఉత్తరం యొక్క శరీర భాగంలో ఆరోగ్య సమాచారాలు, కష్టసుఖాలు, కుటుంబ సమస్యలు, బాంధవ్యాలకు అనుగుణంగా సంభోదించుకొంటూ, పెద్దలకు నమస్కారాలు, పిన్నలకు దీవెనలతో ముగిస్తుండేవారు. ఆనాటి ఉత్తరాల్లో ప్రేమ, పెద్దరికం, చక్కని బాంధవ్యాలు కనిపించేవి. వివాహాలు, అమ్మాయిల వోణీ ధారణ లాంటి శుభ సమాచారాలుంటే ఉత్తరానికి నలుమూలల పసుపు రాసి పంపిస్తుండేవారు. చావులాంటి అశుభ వార్తలుంటే సిరా ఉత్తరానికి నలుమూలల రాసి పంపిస్తుండేవారు. అలాంటి ఉత్తరాలు వస్తే చదివి బయటే చించి పడేస్తుండేవారు. మామూలు ఉత్తరాలను ఒక తీగెకు గుచ్చి పదిలంగా ఉంచుతుండేవారు.నేడు ఉత్తరాల సాంప్రదాయం పోయింది. కార్డులను అస్సలువాడడంలేదు. భాషలో సంస్కారహీనత, పెద్దలంటే నిర్లక్షత, గౌరవం కానరావడం లేదు. వాట్సాప్ ద్వారా అర్థం కాని లఘు సందేశాలు పంపించి చేతులు దులిపేసుకుంటారు.



## తెలంగాణలో 20వేట కోట్లతో 4500 కిమీ రహదారులు

### ఖమ్మం పర్యటనలో వెల్లడించిన మంత్రి వేముల

**ఖమ్మం,జనవరి6(ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రంలో ఇప్పటివరకు రూ.20వేల కోట్ల ఖర్చుతో 4500 కిలో మీటర్ల జాతీయ రహదారులను నిర్మించామని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. జిల్లాలోని కూసుమంచి మండలం ఈశ్వరమాధారంలో రూ.15 కోట్లతో నిర్మించనున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్డు నిర్మాణం వేశామని వెల్లడించారు. ఈ పాలసీ ఇండియా లో ఎక్కడ లేదని వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రహదారుల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మదుసూధన్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కుకురాకూల నాగభూషణనీ, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, రైతు బంధు కమిటీ కన్వీనర్ నల్లమల్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అధికారం తలకెక్కిన కెసిఆర్

### దౌర్జన్యాల్లో తెలంగాణ నంబర్ వన్

### వరంగల్ పర్యటనలో ఈటెల రాజేందర్ విమర్శలు

**వరంగల్,జనవరి6(ప్రజామంటలు):** తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అధికార మదం తలకెక్కిందని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజాసంక్షేమం మరిచి కేసీఆర్ నియంతలా పరిపాలిస్తున్నారని, కేసీఆర్ పాలనలో దౌర్జన్యాలు, భూకబ్జాలు పెరిగాయని ఈటల ఆరోపించారు. సీఎం కేసీఆర్ దోపిడి పాలనకు ప్రజలే బుద్ధి చెబుతారని ఈటల హెచ్చరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లో ఈటల రాజేందర్ పర్యటించారు. రెండవసారి ఓటు వేసిన తర్వాత కేసీఆర్‌కు కళ్లు నెత్తికి ఎక్కాయని, ప్రజలను



మర్చిపోయి చక్రవర్తిలాగా, రాజులాగా పరిపాలిస్తున్నాడని మండిపడ్డారు. వేధించడం, డబ్బులు వసూలు చేయడం తప్ప ప్రజలకు న్యాయం చేయాలన్న సంకల్పం కేసీఆర్‌కు లేదని ఈటల ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ నెంబర్ వన్ అంటారని, నిజమే దౌర్జన్యాల్లో నెంబర్ వన్ అని, ప్రజలను కలవకుండా ఉండటంలో కేసీఆర్ నెంబర్ వన్ అని ఈటల ఆరోపించారు. ప్రభుత్వపరమైన ఆస్తులను ఆక్రమించుకోవడంలో నెంబర్ వన్ అని, దళితులకు ఏనాడో ఇచ్చిన భూములను గుంజుకోవడంలో నెంబర్ వన్ అని అన్నారు. ధరణి అని పెట్టి తన భూములు ఉంటాయో పోతాయో అనే బెంగ పడేలా చేయడంలో కేసీఆర్ నెంబర్ వన్ అని ఈటల రాజేందర్ అన్నారు.

## రాచర్ల గొల్లపల్లి గ్రామ స్కూల్లో ఫుడ్ పాయిజన్

### మధ్యాహ్న భోజనం చేసిన విద్యార్థులకు అస్వస్థత

**రాజన్న సిరిసిల్ల,జనవరి6(ప్రజామంటలు):** జిల్లాలోని ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో దారుణం జరిగింది. గ్రామంలోని మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయ్యింది. దీంతో 10 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థత గురైయ్యారు. వెంటనే వారిని సిరిసిల్ల ఆస్పత్రికి తరలించారు. అయితే మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా స్కూల్ లోని మంచి నీటి సంపు రిపేర్ జరుగుతోంది. ఈ క్రమంలో గత మూడు రోజులుగా వాటర్ సరిగా రావడం లేదని స్కూల్ సిబ్బంది తెలిపారు. దీంతో ట్యాంకర్ తో వాటర్ తెప్పించామని చెప్పారు. ఈ వాటర్ తాగడం వల్లనే విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగి ఉంటుందని సిబ్బంది చెబుతున్నారు. సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఫుడ్ పాయిజన్ జరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులను జిల్లా ప్రధాన అసుపత్రికి తరలించి, వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఆటఊక్ష మోహన్ రావు, ఆర్డీఓ శ్రీనివాస్ రావు ఆసుపత్రికి చేరుకొని విద్యార్థుల పరిస్థితి గురించి తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలిపారు.

## కెసిఆర్ పతనానికి నాంది

### కామారెడ్డి రైతుల ఆందోళనపై లక్ష్మణ్

**హైదరాబాద్,జనవరి6(ప్రజామంటలు):** కామారెడ్డిలో రైతుల ఆందోళన కేసీఆర్ పతనానికి నాంది అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. వారి భూములను లాక్కునే కుట్రలను వారే తిప్పి కొట్టారని అన్నారు. ఇంత జరుగుతున్నా



ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... రైతులను మంత్రులు ఎగతాళి, వ్యంగ్యంగా మట్లాడటాన్ని బీజేపీ నేత ఖండించారు. దొడ్డి దారిన కాకుండా.. గ్రామసభ నిర్వహించి మాస్టర్ ప్లాన్‌పై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ పేరుతో ఓట్లు దండుకున్న కేసీఆర్.. రైతుల ఉసురు పోసుకుంటున్నారన్నారు. రాబోయే మూడు నెలల్లో ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటాన్ని ఉధృతం చేస్తోందని తెలిపారు. పల్లె పల్లెకు బీజేపీ పేరుతో రైతు సమస్యలపై పోరాడుతామన్నారు. కేసీఆర్ హటావో తెలంగాణ బచావో నినాదంతో.. మిషన్ 90లక్ష్యంగా ముందుకెళ్తామని చెప్పారు. ఏప్రిల్‌లో కేసీఆర్ ప్రభుత్వంపై అమిత్‌షా ఛార్జ్‌షీట్ విడుదల చేస్తారని తెలిపారు. సంక్రాంతి తర్వాత ప్రజా సమస్యలపై మేధావుల సమ్మేళనం నిర్వహిస్తామన్నారు. తెలంగాణను కాపాడుకోవటం కోసం మేధావులు, కవులు, కళాకారులు స్పందించాలని కోరారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్న కేసీఆర్ ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. రైతుబంధు పేరు మీద కేసీఆర్ ప్రభుత్వం బడా బాబులకు కొమ్ము కాస్తోందని ఆరోపించారు. మోదీ నాయకత్వంలోని కేంద్రం మాత్రమే రైతులకు న్యాయం చేస్తోందని లక్ష్మణ్ తెలిపారు.

## నీటిపారుదల శాఖ డిఇఇ ఆత్మహత్య

**నిజామాబాద్,జనవరి6(ప్రజామంటలు):** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నీటి పారుదల శాఖ డీఈఈ వెంకటరమణారావు ఆత్మహత్యకు పాల్పడ్డారు. శుక్రవారం ఉదయం గోదావరి నదిలో ఆయన మృతదేహం నీటిలో తెలియాడటంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో నవీపేట్ మండలం పోతంగల్‌లో అదృశ్యమైనట్టు కుటుంబ సభ్యులు నవీపేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇంటి నుంచి బైక్‌పై వెళ్లిన అతను గోదావరి వద్ద బైక్‌ను వదిలివేయడంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఇవాళ నదిలో ఆయన మృతదేహం లభించడంతో.. వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. ఆయన మృతికిగల కారణాలు తెలియాల్సి ఉన్నది.



# కామారెడ్డి బందతో ఉద్రిక్తత

### స్వచ్ఛందంగా వాణిజ్య సముదాయాల మూసివేత - రైతుల ఆందోళనలను అడ్డుకున్న పోలీసులు - ఎక్కడిక్కడ అరెస్ట్ చేసి తరలింపు

**కామారెడ్డి,జనవరి6(ప్రజామంటలు):** కామారెడ్డి కొత్త మాస్టర్ ప్లాన్‌కు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా బంద్ ఉద్రిక్తంగా మారింది. రైతులు రోడ్లపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారు. అయితే రైతులు చేపట్టిన ఆందోళన భాగంగా బంద్ పాటిస్తున్నారు. రైతు ఐక్యవేదిక ఇచ్చిన బంద్ కు పలు రాజకీయ పార్టీలు ఇప్పటికే మద్దతు తెలిపాయి. స్థానిక రైతులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కామారెడ్డి టౌన్‌లో వ్యాపార సంస్థలను మూసి వేయించారు. మరోవైపు వ్యాపారులు కూడా స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు పలికారు. వ్యాపార సంస్థలను మూసేసారు. బందుకు మద్దతుగా విద్యాసంస్థలకు కూడా సెలవు ప్రకటించారు. దీంతో రైతులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపారు. పోలీసులు అప్రమత్తం అయి వారిని అరెస్ట్ చేశారు. మరోవైపు కామారెడ్డి నియోజకవర్గం బీజేపీ ఇన్ చార్జ్ కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఉదయమే పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఆయనను ఇంటి నుంచి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇటు కామారెడ్డి పట్టణంలో బీజేపీ నేతలు బైక్ ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛందంగా షాపులు బంద్ చేయాలని వ్యాపార, వాణిజ్య వర్గాలను కోరారు. రైతుల భూములపై స్పష్టత ఇచ్చే వరకూ ఉద్యమాన్ని ఆపేదిలేదని బీజేపీ నేతలు స్పష్టం చేస్తున్నారు. మరోవైపు బైక్ ర్యాలీ చేపట్టిన బీజేపీ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. మరోవైపు చనిపోయిన ఎల్లారెడ్డి రైతు పయ్యావుల రాములు కుటుంబ సభ్యులను బండి సంజయ్ పరామర్శించనున్నారు. ఇప్పటికే కామారెడ్డి బంద్ కు బీజేపీ మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. కామారెడ్డి మున్సిపాలిటీ కొత్త మాస్టర్ ప్లాన్ ప్రపోజల్స్‌పై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. కామారెడ్డి టౌన్, విలీన గ్రామాలు అడ్లూర్, అడ్లూర్ ఎల్లారెడ్డి, టెకిర్యాల్, ఇల్చిపూర్, దేవునిపల్లి, లింగాపూర్, సరంపల్లి, పాతరాజంపేట, రామేశ్వర్‌పల్లి కలుపుకొని 61.5 చదరపు కిలోమీటర్ల పరిధికి సంబంధించి ఢిల్లీకి చెందిన ఒక కన్సల్టెన్సీ మాస్టర్ ప్లాన్ రూపొందించింది. దీంతో డ్రాఫ్ట్ రిలీజ్ చేసిన అధికారులు 2023 జనవరి 11 వరకు అభ్యంతరాలు చెప్పుకునేందుకు అవకాశం ఇచ్చారు. ప్లాన్‌లో ఇక్కడ 8.5



శాతం ఏరియా 1,200 ఎకరాల భూమిని ఇండస్ట్రియల్‌కింద ప్రతిపాదించారు. ఇందులో దాదాపు 900 ఎకరాలు నేషనల్ హైవే పక్కన..టౌన్ కు దగ్గరగా ఉన్న భూములే ఉన్నాయి. ఇందులో ఎక్కువగా పచ్చని పంటలు పండే భూములు ఉండడంతో ఆయా గ్రామాల రైతులు ఆందోళనకు దిగారు. ఇండస్ట్రియల్ జోన్‌లో ఇండ్ల నిర్మాణానికి పర్మిషన్‌రాదని, నిర్మాణాలకు బ్యాంకులు లోన్లు కూడా ఇవ్వవని, ఫలితంగా భూముల విలువ తగ్గుతాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరినీ సంప్రదించకుండా.. తమకు చెప్పకుండా మాస్టర్‌ప్లాన్ ఎలా తయారు చేస్తారంటూ రైతులు నిలదీస్తున్నారు. 100 ఫీట్ల రోడ్డు ప్రతిపాదన మీదా రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీ నయకుల వెంచర్లకు ఉపయోగపడేలా ఈ రోడ్డు ప్రపోజ్ చేశారని, దీని వల్ల తమ విలువైన భూములు పోతాయని అంటున్నారు. దీంతో ఆయా గ్రామాల రైతులు ఐక్య కార్యాచరణ కమిటీగా ఏర్పడి ఆందోళనలు ప్రారంభించారు. మున్సిపల్ ఆఫీసు ఎదుట ధర్నా, కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ల ఘెరావ్, ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఇంటి ముట్టడి, భిక్షాటన వంటి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. శుక్రవారం నుంచి మున్సిపల్ ఆఫీసు ఎదుట నిరసన



దీక్షలు చేస్తున్నారు. అడ్లూరు ఎల్లారెడ్డి రైతు రాములు ఆత్మహత్య చేసుకోగా బుధవారం డెడ్‌బాడీతో ఆందోళన చేశారు. గురువారం రైతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి కామారెడ్డి కలెక్టరేట్ ముందు బైఠాయించారు. పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. పలువురు గాయ పడ్డారు. కొందరు మహిళలు స్పృహ తప్పి పడిపోయారు. ర్యాలీలు, ధర్నాలతో దాదాపు 10 గంటల పాటు కామారెడ్డి పట్టణంలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. నెలరోజులుగా ఆందోళన చేస్తున్నా ఎవరూ పట్టించుకోక పోవడం, తన భూమి ఇండస్ట్రియల్ జోన్‌లోకి పోతే తనకు నష్టం జరుగుతుందన్న ఆవేదనతో రాములు అనే రైతు బుధవారం ఆత్మహత్య చేసుకోవడంతో సర్కారుపై రైతులు కన్నెర్ర చేశారు.

## గిరిజనులకు రాయల్టీ డబ్బులు

### అధికారులతో సమీక్షలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి6(ప్రజామంటలు):** అటవి సంపదపై వచ్చే ఆదాయం ఆ ప్రాంత ప్రజలకే చెందాలనే ఉద్దేశ్యంతో రాయల్టీ డబ్బులను కూలీలకు బోనస్ రూపంలో ప్రభుత్వమే చెల్లిస్తుందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అరణ్య భవన్ లో కూలీలకు తునికాకు సేకరణ పెండింగ్ బోనస్ చెల్లింపులు, ఈ సీజన్ లో తునికాకు సేకరణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే ఆలస్యమైన బోనస్ డబ్బులను వీలైనంత త్వరగా కూలీలకు చెల్లించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వేసవిలో సుమారు 2. 50 లక్షల మంది గిరిజన, గిరిజనేతర కూలీలకు ఆదాయం సమకూర్చిపెట్టే తునికాకు సేకరణకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అడవిపై స్థానిక ప్రజలకే



పూర్తి హక్కులు ఉన్నాయని వెల్లడించారు. అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర పునర్విభజన అనంతరం ఇరు రాష్ట్రాల నెట్ రెవెన్యూ షేర్ లను తేల్చడం, కూలీలు వేర్వేరు ప్రాంతాల్లో ఉండటంతో వారి వివరాల సేకరణ వల్ల బోనస్ చెల్లింపుల్లో జాప్యం జరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. తునికాకు సేకరించే కూలీల పేర్లు, బ్యాంక్ ఖాతాల వివరాల సేకరణ పూర్తైందని, దాదాపు రూ. 233 కోట్ల బోనస్ డబ్బులు చెల్లించాల్సి ఉందని చెప్పారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, అటవీ శాఖ స్పెషల్ సీఎస్ శాంతికుమారి, పీసీసీఎఫ్ ఆర్.ఎం. డొబ్రియల్, అటవీ అభివృద్ధి సంస్థ వీసీ , ఎండీ చంద్రశేఖర్ రెడ్డి, అదనపు పీసీసీఎఫ్ వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## దేశానికి ఆదర్శంగా రైతు సంక్షేమం

### తెలంగాణ రైతాంగం దశ తిరిగింది: ఎమ్మెల్యే

**జగిత్యాల,జనవరి6(ప్రజామంటలు):** దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో మాత్రమే రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలవుతు న్నాయని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. వారి కోసం అనేక పథకాలు పెడుతూ వారి అభివృద్ధి లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుఓందని ఎమ్మెల్యే అన్నారు. రైతుబంధు అన్నది కేవలం తెలంగాణలో మాత్రమే అందుతున్న కార్యక్రమమని అన్నారు. దాదాపు 50వేల కోట్లు అందచేస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌దని అన్నారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు, వ్యవసాయ పెట్టుబడి కొరకు ఎకరాకు రూ.పది వేల సహాయం, మిషన్ కాకతీయ ద్వారా సాగునీరు అందిస్తున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ప్రమాద బీమా సదుపాయం ద్వారా ఐదు లక్షల నగదు మృతుడి కుటుంబానికి అందిస్తున్నామని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. బిజెపికి ఇవన్నీ కనిపించడం లేదా అని సంజయ్ అన్నారు. తెలంగాణలో అమలవుతున్న అనేక పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు. సంక్షేమ కార్యక్ర మాలకు అత్యధిక నిధులు ఖర్చు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమ రంగానికి పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పలు పథకాలు ప్రవేశపెట్టడంతోపాటు సమర్థవంతంగా అమలు చేస్తుందన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయాలనే సంకల్పంతో రైతుబంధు పథకం కింద పెట్టుబడి సాయం అందించే కార్యక్రమం దేశానికే ఆదర్శమని అన్నారు. ఎకరాకు రెండు పంటలకు రూ.10వేలు అందించడం ద్వారా రైతాంగాన్ని అప్పుల ఊబిలో నుంచి బయటకు తీసుకురావాలన్నది లక్ష్యమని చెప్పారు. రైతుల కుటుంబాలకు మరింత భరోసాగా నిలిచేందుకు రైతులకు బీమా సౌకర్యాన్ని కల్పి స్తుందని, ప్రతిరైతుకు రూ.5 లక్షలు బీమా వర్తించేలా ఈ పథకం అమలు జరుగుతుందన్నారు. బీమా ప్రీమియం ప్రతి సం వత్సరం ప్రభుత్వమే చెల్లించడం ద్వారా రైతులపై ఎలాంటి భారం లేకుండా ఈ పథకం అమలు చేయనుందని, ఈ పథకం సైతం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.

## తెలంగాణ సంక్షేమ పథకాలన్నీ ఆదర్శం

### రైతుబంధుతో కెసిఆర్ పక్షపాతిగా నిలిచారు

**జనగామ,జనవరి6(ప్రజామంటలు):** దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. వివిధ పార్టీల నుంచి పలువురు నాయకులు తెరాస పార్టీలో చేరడంతో విపక్షాలకు దిక్కుతోచక విమర్శలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ఓర్వలేక ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయ కులు అభివృద్ధికి సహకరించి బంగారు తెలంగాణ నిర్మాణానికి పాటుపడాలని హితవు పలికారు. దళితుల అభ్యున్నతి, సంక్షేమం, అభివృద్ధికి పాటుపడుతూ దళితుల పక్షపాతిగా ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవహరిస్తున్నారని కొనియాడారు. రైతుబంధు అమలుతో మనసున్న మారాజు కేసీఆర్ అన్నారు. రైతులకు నిరంతర విద్యుత్ అందిస్తున్న ఘనత దేశంలో తెలంగాణ రాష్ట్రానికే దక్కుతుందన్నారు. ఉచిత విద్యుత్ అందిస్తున్న తెలంగాణ రాష్ట్రం చరిత్ర పుటల్లో నిలిచిపోనుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వాల హయాంలో లేని విధంగా టీఆర్ఎస్ పాలనలో దళితులకు అన్నిరంగాల్లో పెద్దపీట వేస్తున్నారని, దళితులను సామాజికంగా తలెత్తుకునేలా పదవులు అందిస్తున్నారని అన్నారు. బంగారు తెలంగాణ సాధన కేవలం కేసీఆర్ వల్లే సాధ్యమవుతుందన్నారు.

## ఉత్తరాదిని వదలని చలిపులి

### చలిగాలులకు కాన్పూర్‌లో 25 మంది మృతి

**న్యూఢిల్లీ,జనవరి6(ప్రజామంటలు):** దేశంలోని పలు ప్రాంతాలను చలిపులి వణికిస్తోంది. గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతల స్థాయి భారీగా పడిపోతోంది. విపరీతమైన చల్లటి గాలులు వీస్తున్నాయి.



పొగమంచు దట్టంగా అలముకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చలి కారణంగా ఉత్తర్‌ప్రదేశ్ కాన్పూర్‌లో గురువారం ఒక్కరోజే ఏకంగా 25 మంది మరణించారు. వీరంతా గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా మృతి చెందినట్లు నివేదికలు వెల్లడించాయి. వీరిలో 17 మంది ఎలాంటి వైద్య సహాయం అందక ముందే ప్రాణాలు కోల్పోయినట్లు నివేదికలు తెలిపాయి. తీవ్రమైన చలి కారణంగా రక్తపోటు ఒక్కసారిగా పెరిగి రక్తం గడ్డకట్టడం వల్ల గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్‌లు వస్తున్నాయని వైద్యులు తెలిపారు. లక్నోలోని కింగ్ జార్జ్ మెడికల్ యూనివర్శిటీ (ఐఉఓఙ)కి చెందిన అధ్యాపకుడు మాట్లాడుతూ.. 'చల్లని వాతావరణంలో గుండెపోటు వృద్ధులకు మాత్రమే పరిమితం కాదు. యుక్తవయసులో ఉన్న వారు కూడా గుండెపోటుకు గురైన సందర్భాలు ఉన్నాయి. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ వెచ్చటి వాతావరణంలో ఉండాలి. వీలైనంత వరకు ఇంట్లోనే ఉండాలి' అని తెలిపారు.

కార్డియాలజీ ఇనిస్టిట్యూట్ కంట్రోల్ రూం ప్రకారం.. గురువారం ఒక్కరోజే 723 మంది హృద్రోగులు ఎమర్జెన్సీ, ఓపీడీకి వచ్చారు. వీరిలో పరిస్థితి విషమంగా ఉన్న 41 మంది రోగులు ఆసుపత్రిలో చేరారు. అనంతరం చికిత్స పొందుతున్న ఏడుగురు హృద్రోగులు చలి కారణంగా ఆరోగ్యం విషమించి మృతి చెందారు.

## నిబంధనల మేరకు వేతనాలు ఇవ్వాలి

### వారిని కార్మికులుగానే గుర్తించాలి

**కొత్తగూడెం,జనవరి6(ప్రజామంటలు):** సింగరేణిలో అనుమతి పొందిన కంట్రాక్టర్ల వద్ద పనిచేస్తున్న ఎస్సీ,ఎస్టీ కార్మికులకు నిబందనల మేరకు వేతనాలు చెల్లించాలని కొత్తగూడెం ఏరియా ఎస్సీ, ఎస్టీ రైట్స్ సంస్థ డిమాండ్ చేసింది. వారిని ఉద్యోగులుగా గుర్తించి కార్మిక చట్టాల మేరకు నడచుకోవాలని అన్నారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆనందఖని వద్దగల సత్తుపల్లి నుంచి ఆర్‌సీహెచ్‌పీ రుద్రంపూర్ వరకు బొగ్గు రవాణా చేస్తున్న లారీ డ్రైవర్, క్లీనర్లు, ఇతర కార్మికులగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు. కాంట్రాక్టర్లు సింగరేణి నియమ నిబంధనలను పాటించడం లేదని కార్మికులు తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు.

## పుట్టినరోజు రక్తదానం చేసిన ఎర్రం శివ

**జనగామ జనవరి 06 (ప్రజామంటలు):** పుట్టిన రోజు జరుపుకుంటున్న జనగామ అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి ఎర్రం శివతో పాటూ వారి మిత్రులు కుమ్మరి కుంట్ల హరికృష్ణ, భీమనాదం సందీప్, మేకల క్రాంతి లు శుక్రవారం జనగామలో రక్తదానం



చేశారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా వైద్య విధాన పరిషత్ సూపరింటెండెంట్ డాక్టర్ పి. సుగుణాకర్ రాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను అభినందించారు. అత్యవసర సమయంలో రక్తనిధి ఏర్పాటు లక్ష్యంగా పుట్టినరోజు వేడుకల సందర్భంగా యువత రక్తదానం చేసి జరుపుకోవడం చాలా సంతోషమని, ఎర్రం శివ గారికి పుట్టినరోజు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్, వంగ ప్రణీత్ రెడ్డి, రామగల్లు విజయ్, బింగి నరసింహులు, అర్ పాషా పాల్గొన్నారు.

### సాగునీటి విడుదల కృషి చేసిన ఎమ్మెల్యేకు

## సింగిల్ విండో పాలకవర్గం సన్మానం

**చిగురుమామిడి జనవరి 06 (ప్రజామంటలు):** మిడ్ మానేరు నుండి తోటపల్లి మీదుగా ఓగులాపూర్ లింకు కెనాల్ ద్వారా చిగురుమామిడి, సైదాపూర్ మండలాల రైతులకు యుద్ధ ప్రాతిపదికన సాగునీరు అందేలా సంబంధిత అధికారులతో



మాట్లాడి కృషి చేసిన హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యేకు శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్లో రైతులు వరి నాట్లు వేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిసి యుద్ధ ప్రాతిపదికన అధికారులతో మాట్లాడి సాగునీటిని విడుదల చేయించిన ఎమ్మెల్యేకు ఈ ప్రాంత రైతులు రుణపడి ఉన్నారని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్న సీఎం కేసీఆర్ కు, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు మరోసారి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కర్వేద మహేందర్ రెడ్డి, డైరెక్టర్లు తాళ్లపల్లి తిరుపతి గౌడ్, పోతరవేణి శ్రీనివాస్ యాదవ్ లు ఉన్నారు.

### వ్యాయమ కళాశాల అధ్యాపకుడు

## ఎడ్ల సురేందర్‌కు అవార్డు ప్రధానం

**హనుమకొండ జనవరి 06 ( ప్రజామంటలు):** కాకతీయ విశ్వవిద్యాలయ వ్యాయమ కళాశాల అధ్యాపకుడు ఎడ్ల సురేందర్ కు వ్యాయమ విద్య లో అత్యుత్తం సేవలకు గాను అవార్డు ప్రధానం చేసారు. ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫిసికల్ ఎడ్యుకేషన్,




ఫిట్నెస్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ అసోసియేషన్, హైదరాబాద్ వారు ఈ అవార్డును ప్రధానం చేసారు. దేశ వ్యాప్తంగా వ్యాయమ విద్య లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన వ్యాయమ అధ్యాపకులకు ఈ అవార్డు కు ఎంపిక చేస్తారు, తెలంగాణా లో మొత్తం ఇద్దరు ఈ అవార్డు కు ఎంపిక కాగా, కాకతీయ విశ్వవిద్యాలయ పరిదిలో ఎడ్ల సురేందర్ ఒకరు. ఈ అవార్డు కింద జ్ఞాపిక, శాలువా, ప్రశంసా పత్రం హైదరాబాద్ లో నిర్వాహకులు పాలమూరు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య రాథోడ్, వైఎంసిఎ ప్రిన్సిపాల్ శ్యాంసన్ సామ్యూల్, ఆచార్య చిన్నపరెడ్డి, గుల్బర్గా విశ్వవిద్యాలయ ఆచార్యులు ఆచార్య పెసోడి, ప్రొఫెసర్ రాజేష్ చేతుల మీదుగా అందుకున్నారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

### ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ రెస్లింగ్

## ఫ్రీ స్టైల్ (మహిళా) పోటీలకు కే.యూ. టీమ్

**హనుమకొండ జనవరి06 ( ప్రజామంటలు):** పూణే లోని సావిత్రి బాయి ఫులే విశ్వవిద్యాలయం లో జనవరి 6 నుంచి 9 వరకు జరుగు అల్ ఇండియా ఇంటర్



యూనివర్సిటీ రెస్లింగ్ ఫ్రీ స్టైల్ (మహిళా) పోటీలకు, కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల నుంచి క్రీడాకారులను ఎంపిక చేసారు. వీరిలో కిట్స్ కళాశాల సుమయ్య తబుస్సుం, జే.మాధురిబీ యూనివర్సిటీ కాలేజీ పి.మనీషాబీ వరంగల్ (వెస్ట్), టీఎస్.డబ్ల్యూ.ఆర్.డి.సి (వరంగల్) ఎస్ పరమేశ్వరి, ఎ అఖిల, ఎన్ సుష్మిత బీ మంచిర్యాల టీఎస్.డబ్ల్యూ.ఆర్.డి.సి, కే. అంజలి, పి వందన, జి. ప్రవల్లిక ఉన్నట్టు వీరికి మానేజర్ గా ఆసిఫాబాద్ టీఎస్.డబ్ల్యూ.ఆర్.డి.సి, వ్యాయమ సంచాలకులు బి. హారిక వ్యవహరిస్తారని విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శిని ఆచార్య సవితా జ్యోత్స్న తెలిపారు.

### ఉమ్మడి రాష్ట్రంలో నిర్మాణంలో నిలిచిపోయిన గృహాల వారికి

## డబల్ బెడ్ రూమ్‌లో అర్హత కల్పించాలి

**జగిత్యాల జనవరి 06 (ప్రజామంటలు):** ఉమ్మడి రాష్ట్రంలో నిర్మాణంలో నిలిచిపోయిన ఇండ్ల లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్లు ఇవ్వాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ పథకం కింద మంజూరైన 4000 ఇళ్లలో 1676 ఇళ్లు వివిధ నిర్మాణాల్లో నిలిచి పోగా, 2324 ఇళ్లు నిర్మాణం ప్రారంభం కాలేదు. జగిత్యాలకు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేకంగా నాలుగేళ్ల క్రితం 4000 డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేశారు. 2018 లో అప్పటి మంత్రి కేటీఆర్ డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నాలుగేళ్లు గడుస్తున్నా నేటికీ పూర్తి చేయలేదు. ఉమ్మడి రాష్ట్రంలో వివిధ దశల్లో నిలిచిపోయిన ఇళ్ల లబ్దిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపుకు అర్హత లేదంటూ..నిలిచిపోయిన ఇళ్లు పూర్తి చేసుకునేందుకు నిధులు మంజూరు చేయకుండా లబ్ది దారుల పై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోంది. నూకపల్లిలో లబ్దిదారులకు ఇళ్లు కేటాయించినా నిర్మాణ పనులు ప్రారంభించని 2324 మందికి డబుల్ బెడ్రూంల కేటాయింపులో ప్రాధాన్యం ఇవ్వాలి.



**లాటరీ తీయాల్సిన అవసరం ఏముంది?!**

అధికారిక లెక్కల ప్రకారం జగిత్యాల పట్టణంలో 5600 మంది డబుల్ బెడ్రూం ఇంటి కోసం ధరకాస్తు చేసుకోగా, అధికారులు 3459 మందిని అర్హులుగా గుర్తించారు. జగిత్యాల అర్బన్ హౌజ్ కాలనీలో 4500 డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మిస్తున్నారు. అర్హులకు అవసరమైన ఇళ్లు అందుబాటులో ఉన్నా లాటరీ తీస్తూ లబ్ధిదారులను ఎందుకు ఆందోళనకు గురి చేస్తున్నారని ప్రశ్నించారు. లాటరీ ఎంపికలో ఇళ్ల కోసం ప్రశ్నించిన మహిళలపై ఆడబిడ్డలు అని కూడా చూడకుండా పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ లబ్దిదారుల్లో ఆందోళన తొలగించేలా ఇళ్ల కేటాయింపు నిర్వహించి, మిగిలిన ఇళ్లకు ధరఖాస్తు స్వీకరించి అవసరమైతే లాటరీ పద్ధతిలో లబ్ది దారులను ఎంపిక చేయాలని జీవన్ రెడ్డి అన్నారు. వివిధ దశల్లో నిలిచిపోయిన ఇళ్లు పూర్తి చేసుకునేందుకు ఒక్కో ఇంటికి రు. 3 లక్షల చొప్పున రు. 50 లక్షలు మంజూరు చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లేపల్లి దుర్గయ్య, తాటిపర్తి దేవేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, మున్నా, రమేష్ రావు, నక్క జీవన్, బండ శంకర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రమేష్ బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా మధు, రఘువీర్ గౌడ్ పాల్గొన్నారు.

### టీచర్ పోస్టుల ఖాళీలు భర్తీ చేయాలని

## అదనపు కలెక్టర్‌కు బీసీ సంఘం వినతి

**జగిత్యాల జనవరి 06 (ప్రజామంటలు):** ప్రభుత్వ పాఠశాలల్లో 44 వేల టీచర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయడంతో పాటు మైనారిటీ గురుకుల పాఠశాలల్లో 12 వేల పోస్టులు, ఎయిడెడ్ పాఠశాలల్లో 4900 టీచర్ల పోస్టులు, ఆదర్శ పాఠశాలల్లో 2000 టీచర్ల పోస్టులు, కస్తూర్బా పాఠశాలలో 1200 టీచర్ల పోస్టులు, ఖాళీగా ఉన్నాయి. ఇవి కాక ప్రభుత్వ పాఠశాలల్లో 4000 కంప్యూటర్ టీచర్ల పోస్టులు, 10,000 పి.ఈ.టి టీచర్ల పోస్టులు, 5000 ఆర్ట్ %d% క్రాఫ్ట్, డ్రాయింగ్ టీచర్ల పోస్టులు 3000 లైబ్రేరియన్ టీచర్ల పోస్టులు, 4000 జూనియర్ అసిస్టెంట్ టీచర్ల పోస్టులు, 10000 అటెండర్ల పోస్టులు, ఖాళీగా ఉన్నవి. ఇంత పెద్ద ఎత్తున పోస్టులు ఖాళీగా ఉంటే భర్తీలు చేయకుండా ఇటు విద్యార్థుల భవిష్యత్తుతో పాటు అటు నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాట మాడుతుందని బి.సి సంక్షేమ సంఘం ఆవేదన వ్యక్తం చేస్తున్నది. 44000 టీచర్ల పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుంది. ఒకవైపు ప్రభుత్వం పర్మినెంట్ టీచర్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో విద్యార్థుల విద్యా ప్రమాణాలు దెబ్బతింటున్నాయి. పర్మనెంట్ టీచర్లను నియమించకుండా టెంపర్వరి టీచర్లను రకరకాల పేర్లతో నియమించి విద్యావ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నాయి. నేటి విద్యార్థులే రేపటి తరానికి భావిభారత పౌరులు. ఇలాంటి విద్యార్థులతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటమాడకుండా వెంటనే టీచర్లను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాము. లేనిచో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులతో విద్యార్థులతో పెద్ద ఎత్తున విద్యాశాఖ కార్యాలయాలను ముట్టడి చేస్తామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో బి.సి. సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మినారాయణ, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు



ఎలగొండ రాధాకిషన్, బి.సి. జాగృతి సంస్థ జిల్లా ఇంచార్జ్ సీపతి రమేష్, బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల పట్టణ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమల్ల సంజయ్ సామ్రాట్, జిల్లా యువజన సంఘం కార్యదర్శి సిరిపురం శ్రావణ్ కుమార్, బి.సి. సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి గంగారాం, బి.సి. నాయకులు తిరుపురం శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### అల్ఫోర్స్ ఈ టెక్నోలో ముందస్తు సంక్రాంతి

## వేడుకలు ప్రారంభించిన డా. నరేందర్ రెడ్డి

**జగిత్యాల జనవరి 06 (ప్రజామంటలు):** మల్యాల ఎక్స్ రోడ్డులోని అల్ఫోర్స్ ఈ టెక్నోలో స్కూల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు పల్లె వాతావరణంలో ఘనంగా జరిగాయి. పల్లె సీమ తరహాలో ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఏర్పాట్లకు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ రాజరాజేశ్వర దేవికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నరేందర్ రెడ్డి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సంక్రాంతి పండుగ ద్వారా సాంప్రదాయ పరిరక్షణ సందేశాన్ని అందించవచ్చని, పండుగల విశిష్టతను వ్యాప్తింప జేయవచ్చని తెలుపుతూ సంక్రాంతి పల్లెల్లో చాలా గొప్పగా బేదభావాలు పక్కన పెట్టి ప్రేమ ఆప్యాయతలను పంచుకుంటూ వాయనాలు ఇచ్చుకుంటూ ప్రజలందరూ మధురానుభూతిని ఆస్వాదిస్తారు ప్రస్తుత పోటీ ప్రపంచంలో పండుగల యొక్క ప్రాముఖ్యత మరింత పెంచవలసిన అవసరం ఉందని తద్వారా పండగల యొక్క వైభవాన్ని తెలిపిన వారవుతామని చెప్పారు. విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక, వివిధ పండుగలకు సూచించే కార్యక్రమాలను విశేషంగా చేపడుతున్నామని తెలుపుతూ పాఠశాలలో విద్యార్థులకు ప్రతి పర్వదినాన్ని పురస్కరించుకొని విశేషంగా పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపడుతున్నామని చెప్పారు. అందులో భాగంగానే నేడు పాఠశాలలో వివిధ రంగుల దుస్తుల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగినదని వారు చెప్పారు వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించేటువంటి సంక్రాంతి తెచ్చింది సంబరం ఊరంతా కదిలించే మన పండుగకు ముత్యాలు



చాలా అలరించాయి ప్రత్యేకంగా విద్యార్థులు చేపట్టిన సంక్రాంతి సంతోషాన్ని తెచ్చింది అని నాటకాన్ని ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో సుమారు వందమంది విద్యార్థులు వివిధ రంగుల సంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పండుగ వాతావరణం రెట్టింపు చేశారు. పల్లె వాతావరణం కన్నులకు కట్టే విధంగా ఏర్పాటు చేసిన పిండి వంటలు తయారీ, నారు వేయడం గంగిరెద్దుల ఆటలు, బసవన్న చేష్టలు అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొత్తకొండ బ్రహ్మోత్సవాలకు సి.పి.ని ఆహ్వానించిన ఆలయ ఈ.వో.

**భీమదేవరపల్లి జనవరి 06 (ప్రజామంటలు):** వీరభద్ర స్వామి దేవస్థానం భద్రకాళి దేవి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ కు అందజేసి బ్రహ్మోత్సవాలకు రావలసిందిగా ఆలయ ఈఓ పి. కిషన్ రావు, ఆలయ పాలక మండలి అధ్యక్షులు మాడిశెట్టి కుమారస్వామి ఆహ్వానించారు. అనంతరం కాజీపేట ఏసీపి శ్రీనివాస్, ఎల్కతుర్తి సిఐ ఎస్. శ్రీనివాస్, ములకనూరు ఎస్సై ప్రవీణ్ కుమార్, అడ్మినిస్ట్రేషన్ ఎసిపి తిరుమల్ లను కలిసి కల్యాణానికి రావాలని ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో ఉప ప్రధాన అర్చకులు కాంచనపల్లి రాజయ్య, వీరభద్రయ్య, మొగిలిపాలెం రాంబాబు, శ్రీకాంత్ శర్మ తదితరులు ఉన్నారు.



## ధర్మపురి స్వామిని దర్శించుకొన్న గణేష్ గుప్త

**ధర్మపురి జనవరి 06 (ప్రజామంటలు):** నిజామాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు గణేష్ గుప్త శ్రీ స్వామివారిని దర్శించుకొన్నారు. వీరికి ముందుగా



దేవస్థానం సాంప్రదాయం ప్రకారం సాదరంగా స్వాగతం పలికి పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి దేవస్థానం రెనవేషన్ కమిటి సభ్యులు ఇందారపు రామయ్య శేష వస్త్రం ప్రసాదం ఇచ్చి సన్మానించారు.

## జర్నలిస్టుల టియూడబల్యూజే, టిజేఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ

**మహాదేవపూర్ జనవరి 06 (ప్రజామంటలు):** జర్నలిస్టుల టియూడబల్యూజే, టిజేఎఫ్ పోస్టర్ ఆవిష్కరణ, మహాదేవపూర్ మండల కేంద్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ టియూడబల్యూజే, టిజేఎఫ్ ఆధ్వర్యంలో సమావేశాలను ఈనెల 8 తేదీ నుండి 10 తేదీ వరకు హైదరాబాద్ లో నిర్వహించే కార్యక్రమానికి




జర్నలిస్టు మిత్రులందరు, హాజరు కావాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాత్రేవుల లచ్చయ్య, సీనియర్ జర్నలిస్ట్ నేత కోరారు. ఈ సందర్భంగా మహాదేవపూర్ ప్రెస్ క్లబ్ లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యక్షుడు ఎస్కే నజీర్, బెల్లంపల్లి సురేష్, కేదారి ప్రవీణ్, జమీల్, శ్రీనివాస్, ముబిన్, మజీద్, భాస్కర్, అన్వర్ పాల్గొన్నారు.

## మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు

**మహాదేవపూర్ జనవరి 06 (ప్రజామంటలు):** మహాదేవపూర్ మండలంలోని కిష్టారావు పేట గ్రామంలో ఉదయం పోలీస్ వారు కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది మావోయిస్టులు గ్రామాల్లో సంచరిస్తున్నారన్న సమాచారం మేరకు గ్రామంలో సోదాలు చేసి ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి ఎస్సై రాజ్ కుమార్



మాట్లాడుతూ.... మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగింది గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించడం జరిగింది మత్తు పదార్థాలైనా గంజాయి గుట్కా సారు వంటివి విక్రయించవద్దని, ఒకవేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమించి విక్రయాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజకుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బియ్యం కోటా తగ్గించవద్దు

### సీఎం కేసీఆర్‌కు మందకృష్ణ మాదిగ బహిరంగ లేఖ

**సికింద్రాబాద్ జనవరి 06 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి పేదలకు ఇస్తున్న 6 కిలోల రేషన్ బియ్యం కోటాను 5 కిలోలకు తగ్గిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనది కాదని పేర్కొంటూ శుక్రవారం సీఎం కేసీఆర్ కు మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ బహిరంగ లేఖ రాశారు. తక్షణమే బియ్యం కోటా తగ్గింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేవారు. ఎన్నో ఆరోగ్య సంస్థలు వారి నివేదికల్లో ప్రతి మనిషికి నెలకి సగటున 15 కిలోల బియ్యం అవసరమని తెలిపిన నేపద్యంలో బియ్యం కోటాను 15 కిలోలకు పెంచాల్సింది పోయి అమలు లో ఉన్న 6 కిలోల కోటాను 5 తగ్గించడం పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని



తెలుపుతుందన్నారు. లక్షల కుటుంబాలకి ఇబ్బంది పెట్టే ఈ నిర్ణయంపై పునరాలోచించాలని సీ.ఎం. ను మందకృష్ణ మాదిగ కోరారు.

## సరస్వతీ అమ్మవారికి 'వెండి వీణా' బహుకరణ

**సికింద్రాబాద్ జనవరి 06 ( ప్రజామంటలు):** శ్రీ జ్ఞానసరస్వతీ అమ్మవార్లకు స్టేట్ బ్యాంక్ మాజీ అధికారి ఏ.వీ. రత్నం వెండి వీణా ను శుక్రవారం బహుకరించినట్లు



ముషీరాబాద్ లోని శ్రీ జ్ఞానసరస్వతీ ఆలయ ధర్మాధికారి కళా వీ.ఎస్. జనార్ధన్ మూర్తి తెలిపారు. ఇటీవల ఆలయంలో అనేక పునర్నిర్మాణ పనులు చేపట్టామని, భక్తులు తమ విరాళాలను అమ్మవార్లకు అందచేయవచ్చని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## స్కీం వర్కర్లను పర్మినెంట్ చేసి

## కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్

### తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ వినతిపత్రం

**భీమదేవరపల్లి జనవరి 06 (ప్రజామంటలు):** అంగన్వాడి, ఆశా, మధ్యాహ్న భోజనం, గ్రామీణ ఉపాధి హామీ, ఎన్హెచ్ఎంలోని వివిధ స్కీములు, ఐకెపి వివో ఏలు, సర్వ శిక్ష అభియాన్ తదితర 72 స్కీముల్లో దేశవ్యాప్తంగా స్కీం వర్కర్లు



పనిచేస్తున్నారు. తమ హక్కుల సాధనకై సిఐటియు పిలుపులో భాగంగా స్కీంవర్కర్లు గురువారం నిరసన కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం మండల తాహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకురాలు రజిత మాట్లాడుతూ%౫%. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అత్యంత కీలక పథకాల నిర్వహణలో పనిచేస్తున్న స్కీం వర్కర్లకు ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని వెంటనే పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించి స్కీం వర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశాలు కల్పన, పుతిలి, జ్యోతి, స్వరూప, ఎలీషా, గంగా జమున, జి. పద్మ స్వరూపలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నేతను

## పరామర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**సికింద్రాబాద్ జనవరి 06 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట భారతీయ జనతా పార్టీ డివిజన్ నాయకుడు కుర్మ శంకర్ తల్లి కుర్మ లింగమ్మ ఇటీవల



అనారోగ్యంతో మరణించగా కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి శుక్రవారం కుర్మ శంకర్ ఇంటికి వెళ్ళి వారి కుటుంబసభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుర్మ శంకర్ ఫ్యామిలీ మెంబర్స్ కు సానుభూతి తెలిపారు. బీజేపీ జిల్లా నాయకులు టి.రాజశేఖర్ రెడ్డి, ఆనంద్ యాదవ్, హరినాథ్ నాయీ, పవన్ పటేల్, ఏసూరి సదానందం, లక్ష్మీ, రమేశ్ పాల్గొన్నారు.

## మరుగునపడిన సిసి రోడ్డు,

## నిధులున్న పట్టించుకోని అధికారులు

**సైదాపూర్ జనవరి 06 (ప్రజామంటలు):** సైదాపూర్ మండలంలోని బొమ్మకల్ గ్రామంలో గ్రామ పంచాయతీకి తెలంగాణ ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన



అధికారుల నిర్లక్ష్యంతో ప్రజా ప్రతినిధుల అవగాహన లోపంతో ఎస్సీ కాలనీ లో సీసీ రోడ్డు డ్రైనేజీ కాలువలు కంపు కొడుతున్న వైనం ఏండ్లు గడుస్తున్న సీసీ రోడ్డు డ్రైనేజీ లేని దుస్థితి పలుమార్లు గ్రామపంచాయతీలో కాలనీవాసులు ఫిర్యాదు చేసిన పట్టింపు చేయని అధికారులు. ఇకనైనా కాలనీలో సీసీ రోడ్డు వేయించాలని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తపరిచారు.

## మెగా వైద్య శిబిరం ప్రారంభించిన

## మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ భోగ శ్రావణి

**జగిత్యాల 06 జనవరి (ప్రజామంటలు):** బాలాంబిక ఫౌండేషన్ జగిత్యాల వారు రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ మెడికవర్



ఆసుపత్రి ఆధ్వర్యంలో కృష్ణా నగర్ లో ఉచిత మెగా వైద్య శిబిరం కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ భోగ శ్రావణి ప్రవీణ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ప్రజలకు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అనంతరం ప్రజలకు వైద్య పరీక్షలు, మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అల్లే గంగసాగర్ నాయకులు దాసరి ప్రవీణ్,సిరికొండ సింగరావ్, ఫౌండేషన్ సభ్యులు, కరీంనగర్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు. ఫౌండేషన్ అధ్యక్షులు మ్యాన సాయి వరుణ్, ఫౌండేషన్ సభ్యులు రాజ్ కుమార్, బాలాజి, రత్నాకర్, గణేష్, సాయి కిరీటి, రాజు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జెడ్పి చైర్ పర్సన్

**జగిత్యాల జనవరి 06 (ప్రజామంటలు):** జగిత్యాల అర్బన్, రూరల్ మండలాలకు చెందిన 28 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 28 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్దిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. తల్లి గర్భం నుండి మొదలు పెడితే ఆడ పిల్ల పెళ్లి అయ్యి అత్తారింటికి వెళ్లే వరకు ప్రభుత్వం తోడుగా ఉంటుందన్నారు. మాతా శిశు రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని అన్నారు. దేశంలో పలు రాష్ట్రాలు తెలంగాణ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయి అని అన్నారు. ప్రతీ పేదింటి ఆడబిడ్డకు పెళ్లికానుకగా 1,00,116 ఇస్తున్న ఏకైక ప్రభుత్వం మన తెలంగాణ సర్కార్ అని చెప్పారు. ఆశా, అంగన్ వాడి లకు జీతాలు పెంచి ప్రజల కోసం వారి సేవలు ఉపయోగిస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయటం ద్వారా ఇతర రాష్ట్రాల కూలీలు నేడు తెలంగాణ లో ఉపాధి పొందుతున్నారు అని గుజరాత్ నుండి సైతం ఇక్కడికి వస్తున్నారు అని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవం తర్వాత మగ,అడ పిల్లలు పుడితే 12, 13 వేలు ఇస్తూ కేసీఆర్ కిట్ అందిస్తున్నారు. పేద మధ్య తరగతి ప్రజల పిల్లలకోసం గురుకుల పాఠశాల లు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్య, సౌకర్యాల కల్పన. నేడు అన్ని పాటశాలలో ఆంగ్ల మాధ్యమం ప్రారంభం అయింది అని అన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేస్తూ డిగ్రీ, పీజీ విద్యార్థుల కోసం కళాశాలకు ప్రభుత్వం ఫీజు చెల్లిస్తుంది అని అన్నారు. ఆడబిడ్డల కోసం ఆరోగ్య లక్ష్మి, షీ టీమ్స్, బతుకమ్మ చీర, ఆరోగ్య కిట్లు, డబల్ బెడ్ రూం ఇండ్లు, బీడీ పెన్షన్ అందజేస్తున్నాము అని అన్నారు. కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు అమల్లోకి వచ్చిన తర్వాత బాల్య వివాహాల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందని,చట్ట బద్దం గా వివాహాలు జరుగుతున్నాయి అని తెలిపారు. జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.... అన్ని వర్గాలకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. జగిత్యాల నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి,సంక్షేమం కోసం ఎమ్మెల్యే డా సంజయ్ నిరంతర కృషి చేస్తున్నారు. పేదవారి ఇంట్లో పెద్ద



కొడుకు కెసిఆర్ గా మారారని అన్నారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని, నాయకులను మరవకుండా ఉండి ప్రభుత్వానికి అండగా ఉండడం ప్రజల భాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ములసపు లక్ష్మి, జెడ్పీటీసీ మహేష్, పాక్స్ ఛైర్మెన్ మహిపాల్ రెడ్డి, రైతు బందు సమితి మండల కన్వీనర్ లు రవీందర్ రెడ్డి, జుంబార్తీ శంకర్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు చెరుకు జాన్, ప్రధాన కార్యదర్శి గంగాధర్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసిఫ్, ఉప సర్పంచ్ ల ఫోరం మహేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 30, 31న

## ఛలో ఢిల్లీని విజయవంతం చేయాలి

**జనవరి 20న ధరణి సమస్యలపై కరీంనగర్ లో రైతులతో రాష్ట్ర సదస్సు**

**పల్లా రాజేశ్వర్ రెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలి**

**టీజేఎస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిశీలకులు గోపగాని శంకర్ రావు**

**కరీంనగర్ జనవరి 06 (ప్రజామంటలు):** తెలుగు రాష్ట్రాల విభజన సమయంలో పొందుపర్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30, 31 న నిర్వహించ తలపెట్టిన ఛలో ఢిల్లీ పర్యటనను విజయవంతం చేయాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిశీలకులు గోపగాని శంకర్ రావు పిలుపు నిచ్చారు. శుక్రవారం కరీంనగర్ లోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి నరహరి జగ్గారెడ్డి అధ్యక్షతన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కమిటీ పక్షాన ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిశీలకులు గోపగాని శంకర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలు కీలక అంశాలపై పార్టీ ముఖ్య నేతలతో చర్చించి తీర్మాణాలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ధరణి సమస్యలపై రాష్ట్ర స్థాయి సదస్సును కరీంనగర్ లో ఈ నెల 20న నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు. రైతు స్వరాజ్యవేదిక రాష్ట్ర కన్వీనర్ కన్నెగంటి రవి పై ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి చేసిన అహంకారపూరిత వాఖ్యలను ఈ సమావేశంలో తీవ్రంగా ఖండించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. పార్టీని బలోపేతం చేసేందుకు మండల స్థాయి, నియోజక వర్గ స్థాయి ఇంచార్జులను త్వరలోనే నియమిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పై, రైతు సమస్యలపై తెలంగాణ జనసమితి నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు జనసమితి రాష్ట్ర అధ్యక్షులు, కోరుట్ల



నియోజక వర్గ ఇంచార్జ్ కంతి మోహన్ రెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముక్కెర రాజు, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరికెల్ల స్రవంతి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, జగిత్యాల పట్టణ, ధర్మపురి నియోజక వర్గ ఇంచార్జ్ లు అల్లెంకి శ్రీనివాస్, రామగిరి సంతోష్, విద్యార్థి జన సమితి రాష్ట్ర కార్యదర్శి కేశపాక తరున్, జగిత్యాల జిల్లా విద్యార్థి జనసమితి అధ్యక్షులు జిల్లపల్లి దిలీప్, అరికెల్ల భాను చందర్ తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజె రాష్ట్ర మహాసభల పోస్టర్

## ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల జనవరి 06 (ప్రజామంటలు):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే – టీజేఎఫ్) ద్వీతీయ రాష్ట్ర మహాసభలు, ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయు) 5వ ప్లీనరీ మహాసభల సంబంధించిన పోస్టర్ శుక్రవారం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుల రాంగోపాల్, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు శికారి రామకృష్ణ, అంజుగౌడ్ లతో కలసి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ నెల 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు హైదరాబాద్ లోని పటాన్ చెరువు లో గల జీఎం ఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఈ మహాసభలు జరగనున్నాయి. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టుల నినాదంతో ప్రారంభమైన స్వరాష్ట్రం సిద్దించిన తరువాత ఉద్యమ నాయకులు అల్లం నారాయణ నేతృత్వంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుగా అవతరించి నేడు దేశంలోని పలు రాష్ట్రాల్లో బలంగా ఉన్న ఐ.జే.యు. కు అనుసంధానంగా కొనసాగుతున్న తరుణంలో జరుగుతున్న మహాసభల ప్లీనరీని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రామ్ గోపాల్, జిల్లా అధ్యక్షుడు శికారి రామకృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి అంజు గౌడ్, ప్రింట్ మరియు ఎలక్ట్రాన్ మీడియా ప్రధాన కార్యదర్శులు



సందుపట్ల రాజేశం, వొద్యాటి ప్రవీణ్, ఆర్గనైజేషన్ సెక్రటరీ మహ్మద్ సాజీద్ అలీ, ఫిరోజ్ ఉజ్ జామ, బండారి శివకుమార్, తుమ్మన పెల్లి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 7 జిల్లాలోని అసెంబ్లీ కేంద్రాలలో

## బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా స్క్రీన్ పై వర్చువల్ మీటింగ్

**జనగామ జనవరి 6 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి మాట్లాడుతూ ఈనెల 7 శనివారం జిల్లాలోని అన్ని అసెంబ్లీ కేంద్రాలలో బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా స్క్రీన్ పై వర్చువల్ మీటింగ్ నిర్వహిస్తారని తెలిపారు. బూత్ కమిటీ సభ్యులు, ఆ పై స్థాయి నాయకులు పాల్గొనాలన్నారు. జనగామ నియోజకవర్గంలో జూబ్లీ ఫంక్షన్ హాల్ లో వర్చువల్ మీటింగ్ జరుగుతుందని, పాలకుర్తి అసెంబ్లీ కేంద్రంలో శివం గార్డెన్ లో, స్టేషన్ ఘన్‌పూర్ అసెంబ్లీ కేంద్రంలో సిరిపురం గార్డెన్ లో ఈ వర్చువల్ సమావేశం నిర్వహిస్తారన్నారు. జాతీయ అధ్యక్షులు సాధారణ కార్యకర్త మొదలు పై స్థాయి నాయకుల వరకు వర్చువల్ లో మాట్లాడే అవకాశం ఉంటుందని, జనగామ జిల్లా కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి వర్చువల్ మీటింగును సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ అసెంబ్లీ పాలక్ కట్ట శ్రీకాంత్ రెడ్డి, ప్రబారి హరిశంకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు



సౌడ రమేష్, శివరాజ్ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ హరిశ్చంద్ర గుప్తా, జిల్లా ప్రచార కార్యదర్శి పెద్ద జగదీష్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం పాల్గొన్నారు.

## పెరికపల్లి యాదవ సంఘం

## అధ్యక్షుడిగా మండల భిక్షపతి ఏకగ్రీవం

**సైదాపూర్ జనవరి 06 ( ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం పెరికపల్లి యాదవ సంఘం నూతన కార్యవర్గంను శుక్లవారం సంఘం ఆవరణంలో సభ్యులందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మండల జంపయ్య యాదవ్, అధ్యక్షుడిగా మండల



బిక్షపతి యాదవ్, ఉపాధ్యక్షులుగా మండల సదానందం యాదవ్, కార్యదర్శిగా మద్రి కొమురయ్య యాదవ్, సహాయ కార్యదర్శిగా ముత్యాల కొమురయ్య యాదవ్, కోశాధికారిగా ముత్యాల సదయ్య యాదవ్, కార్యవర్గ సభ్యులుగా మండల తిరుపతి యాదవ్, అరకాల రవీందర్ యాదవ్, ఎగుర్ల మల్లయ్య యాదవ్, మండల ఐలయ్య యాదవ్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్న యాదవ కుల బంధువులకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు జంపయ్య మాట్లాడుతూ.... యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని, యాదవులు ఆర్థిక, సామాజిక,రాజకీయ రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. పెరికపల్లి, శివరాంపల్లి, గొల్లగూడెం గ్రామాల్లో యాదవులంతా ఒకే సంఘంలో దాదాపు 200మంది ఉన్నారన్నారు.ఐక్యతగా ఉంటూ హక్కులను సాధించుకుందామని జంపయ్య పేర్కొన్నారు. యాదవ సంఘంలో పరిధిలో ఒక కమ్యూనిటీ హాల్ భవనంతో ఇన్పాటు 12 గుంటల స్థలం ఉందని చెప్పారు. నూతన కార్యవర్గం ఎన్నిక పట్ల యాదవులు వర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలి

### కలెక్టర్ రవికి వినతి చేసిన మున్సిపల్ చైర్పర్సన్ భోగ శ్రావణి

**జగిత్యాల 06 జనవరి (ప్రజామంటలు):** అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేస్తామని మున్సిపల్ చైర్పెర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్ అన్నారు.



శుక్రవారం జిల్లా కలెక్టర్ రవి కి కలెక్టర్ కార్యాలయంలో మున్సిపల్ చైర్పర్సన్, కౌన్సిలర్లుతో వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని, ఇండ్లు ఉన్నవారికి ఇండ్లు వచ్చాయని, మళ్ళీ రీ సర్వే చేపట్టి అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సర్వే చేయలేదని అర్హులకు కాకుండా అనర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపు చేశారని అన్నారు. ఈనెల 8వరకు కూడా మీసేవ కేంద్రంలో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చెర్మెన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్స్ నాయకులు పాల్గొన్నారు.

## పోలీసులా.. టెర్రరిస్టులా?

**అమరావతి, 06 జనవరి (ప్రజామంటలు):** 'ఎవడయ్యా అసలు మీకు ఉద్యోగం ఇచ్చింది. మీరు పోలీసులా..? టెర్రరిస్టులా..' అని టీడీపీ అధినేత చంద్రబాబు విరుచుకుపడ్డారు. తన సొంత నియోజకవర్గం కుప్పంలో తిరగకుండా తనను అడ్డుకునేందుకు 2 వేల మంది పోలీసులు వచ్చారని.. ఇదే శ్రద్ధ ప్రజల రక్షణలో చూపించి ఉంటే.. కందుకూరు, గుంటూరుల్లో అమాయకుల ప్రాణాలు మిగిలేవని ఆక్రోశించారు. మానసికంగా, శారీరకంగా తనను ఇష్టానుసారంగా వేధిస్తున్నారని.. వారి పేర్లన్నీ గుర్తు పెట్టుకుంటున్నానని హెచ్చరించారు. కుప్పం నియోజకవర్గంలో తన చివరి రోజు పర్యటనలో భాగంగా గుడుపల్లె మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. గుడుపల్లెలో పోలీసులు ఆయనకు ప్రచార రథం ఇవ్వకపోవడం, మైకుకు అనుమతి ఇవ్వకపోవడంతో క్యారవాన్ మీదకు ఎక్కి హ్యాండ్ మైకు ద్వారా ప్రసంగించారు. వేలమంది పోలీసులు వచ్చి టీడీపీ కార్యకర్తలను కొట్టి.. మళ్లీ వాళ్ల మీదే హత్యాయత్నం కేసులు పెట్టడంపై మండిపడ్డారు. కందుకూరు ఘటనలో టీడీపీ ఇన్చార్జిని,



గుంటూరు ఘటనలో ఎన్ఆర్ఐని అరెస్టు చేశారని.. ఇలా చేయడం పోలీసులకు సిగ్గనిపించలేదా అని ప్రశ్నించారు.

**నీకు, నీ నాయకులకు ఆ జీవో వర్తించదా?**

విజయనగరం, నందిగామ, రావులపాలెం, మాచర్లలో మీ నాయకులు తిరిగారు కదా! రాజమండ్రిలో నువ్వు కూడా బహిరంగ సభలు, రోడ్‌షోలు నిర్వహించావు కదా! మీకు జీవో 1 వర్తించదా? మాకో రూలు.. వైసీపీ వాళ్లకో రూలా..? జగన్‌కు ఓటమి భయం పట్టుకుంది. ఆయన్ను దించేసి.. వైసీపీని భూస్థాపితం చేసే వరకు పోరాడతాను. మన ఇసుక బెంగళూరులో దొరుకుతోంది. ఇక్కడ మాత్రం లభించడం లేదు. వైసీపీ నాయకులు ఇసుక, గ్రానైట్, మద్యం వ్యాపారాలు చేస్తూ కోట్లు సంపాదిస్తున్నారు. కుప్పంలో నేను చేపట్టిన ఇంటి నిర్మాణానికి ఈ ప్రభుత్వం అనుమతులు ఇవ్వకుండా అధికారులతో అడ్డుకట్ట వేసింది. చివరకు కోర్టుకు వెళ్లి అనుమతులు తెచ్చుకోవలసిన పరిస్థితి కల్పించారు. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్ తాడేపల్లిలో ప్యాలెస్ కడుతుంటే అడ్డుకోలేదు. నా సొంత నియోజకవర్గంలో నాపైనే ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తుంటే ఇక రాష్ట్రంలో మిగిలినచోట పరిస్థితి ఏమిటి? ఓ మంత్రి ఇక్కడి క్వారీలకు రూ.150కోట్ల జరిమానా విధించారు. ఆపై మధ్యవర్తిత్వం చేసి జరిమానా కడతారా లేదా పార్టీకి రూ.60 కోట్లిస్తారా అంటూ బేరసారాలు చేశారు.



# రవితేజకు ఊపిరిపోసిన ధమాకా



మాస్ మహరాజా మాస్ కంబ్యాక్ ఇచ్చేశాడు. 'క్రాక్' తర్వాత వరుస డిజాస్టర్‌లతో పట్టుకోల్పోయిన మార్కెట్‌ను మళ్లీ పుంజుకునేలా చేశాడు. త్రినాథ్ రావు నక్కిన దర్శకత్వం వహించిన ఈ చిత్రం గత శుక్రవారం రిలీజై మిక్స్డ్ టాక్ తెచ్చుకుంది. కానీ టాక్‌తో సంబంధంలేకుండా భారీ కలెక్షన్లు సాధిస్తుంది. రవితేజ కెరీర్‌లో అత్యంత వేగంగా బ్రేక్ ఈవెన్ సాధించిన సినిమాగా ధమాకా రికార్డు క్రియేట్ చేసింది. ఇక క్రాక్ తర్వా త మళ్లీ ఆ రేంజ్ పర్‌ఫార్మెన్స్‌తో అభిమానులను ఫుల్‌గా ఎంట్టంల్గ÷న్ చేశాడు. తాజాగా రవితేజ వంద కోట్ల క్లబ్‌లో చేరాడు. 'ధమాకా' రిలీజై రెండు వారాలు దాటింది. ఇప్పటికి కలెక్షన్‌లు స్టడీగానే ఉన్నాయి. రోజు రోజుకు ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఆదరణ పెరుగుతందే తప్ప తగ్గడం లేదు. ఓపెనింగ్ డే నుండి ధమాకా వసూళ్ల సునామీ సృష్టిస్తుంది. నెగెటీవ్ టాక్‌తో స్టార్ అయిన ఈ సినిమా వంద కోట్లు సాధించిందంటే విశేషం అనేచెప్పాలి. సంక్రాంతి వరకు ఈ సినిమాకు ఎలాంటి అడ్డు లేదు. ఈజీగా మరో 10కోట్ల గ్రాస్ సాధించే చాన్స్ ఉంది. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా, అభిషేక్ అగర్వాల్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. రవితేజకు జోడీగా 'పెళ్లి సందఆ' బ్యూటీ శ్రీలీల నటించింది. రెండు బ్యాక్ టు బ్యాక్ డిజాస్టర్‌ల తర్వాత ఒక బ్లాక్ బస్టర్ హిట్టు రావడంతో అటు రవితేజ, ఇటు ఆయన ఫ్యాన్స్ సంబురాలు చేసుకుంటున్నారు. ఇక ఈ సినిమాకు ప్రసన్న కుమార్ బెజవాడ కథ-స్క్రీన్‌ప్లే-మాటలు అందించాడు.



శర్వాను పెళ్లిచేసుకునేదీ

# హైదరాబదీయేనా ?



టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్లలో ఒకడైన శర్వానంద్ త్వరలోనే పెళ్లి పీటలెక్కబోతున్నట్లు గత రెండు రోజుల నుండి వార్తలు వస్తున్నాయి. తెలంగాణకు చెందిన అమ్మాయితో శర్వా ఏడడుగులు వేయబోతున్నట్లు తెలుస్తుంది. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఆ అమ్మాయి యూఎస్ఏలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తుందట. అయితే వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంతో ఇటీవలే హైదరాబాద్‌కు తిరిగొచ్చిందని టాక్. ఇక ఇదిలా ఉంటే తాజాగా శర్వా ఎంగేజ్‌మెంట్‌కు సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. శర్వానంద్ ఎంగేజ్‌మెంట్ జనవరి 26న జరుగనున్నట్లు తెలుస్తుంది. సమ్మర్‌లో పెళ్లిని ప్లాన్ చేస్తున్నారట. ఇక శర్వా పెళ్లి వార్త బయటకు రాగానే.. ప్రభాస్ కూడా పెళ్లి చేసుకోవాలని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఇటీవలే శర్వా అన్‌స్టాపబుల్ ఎపిసోడ్‌లో పెళ్ళి ప్రశ్నలపై స్పందిస్తూ.. ప్రభాస్ పెళ్లి తర్వాత నాది అంటూ బదులిచ్చిన విషయం తెలిసిందే. ఇక శర్వా సినిమాల విషయానికొస్తే.. గత కొంత కాలంగా వరుస ఎ÷-లాపులతో సతమతమవుతున్న శర్వాకు గతేడాది రిలీజైన 'ఒకే ఒక జీవితం' మంచి బ్రేక్ ఇచ్చింది. ఈ సినిమా ఇచ్చిన సక్సెస్‌లో శర్వా ప్రస్తుతం రెండు సినిమాలను సెట్స్ మీద ఉంచాడు.





# జైలర్ పైనే రజనీ ఆశలు

సూపర్ స్టార్ రజనీకాంత్ హిట్టు చూసి చాలా కాలం అయింది. నిజానికి 'రోబో' తర్వాత ఇప్పటి వరకు రజనీకు ఆ స్థాయిలో హిట్టు పడలేదు. మధ్యలో 'కబాలీ', 'పేట', '2.నీ' వంటి సినిమాలకు కమర్షియల్‌గా సేఫ్ అయినా.. రజనీ రేంజ్ హిట్ సాధింలేకపోయాయి. ప్రస్తుతం 'రజనీ' ఆశలన్ని జైలర్ సినిమాపైనే ఉన్నాయి. నెల్సన్ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటుంది. ఇప్పటికే చిత్రబృందం రిలీజ్ చేసిన పోస్టర్‌లు, టీజర్ సినిమాపై మంచి అంచనాలు క్రియేట్ చేశాయి. ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. ఈ సినిమాలో మలయాళ స్టార్ మోహన్‌లాల్ గెస్ట్ రోల్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. త్వరలోనే ఈయనపై షూటింగ్ జరుపనున్నట్లు టాక్. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నాడు. కన్నడ హీరో శివరాజ్‌కుమార్ ముఖ్య పాత్ర పోషిస్తున్నాడు. రమ్యకృష్ణ, ప్రియాంక అరుళ్‌మోహన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 14న పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.




అమిగోస్‌లో

## మూడు పాత్రల్లో కళ్యాణ్ రామ్



కల్యాణ్ రామ్, ఆషికా రంగనాథ్ జంటగా రాజేంద్ర రెడ్డి రూపొందిస్తున్న చిత్రం 'అమిగోస్'. ఇదొక స్పానిష్ పదం. స్నేహితుడిని ఉద్దేశించి మాట్లాడేందుకు దీన్ని ఉపయోగిస్తారు. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో కల్యాణ్ రామ్.. మూడు డిఫరెంట్ రోల్స్‌లో కనిపించనున్నాడు. ఇప్పటికే బిజినెస్ మేన్ సిద్దార్థ్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మంజునాథ్‌గా కల్యాణ్ రామ్‌ని ఇంట్రడ్యూస్ చేశారు. తాజాగా మనిషిని పోలిన మూడో మనిషి అంటూ తన మూడో క్యారెక్టర్‌ని పరిచయం చేశారు మేకర్స్. 'ద అన్‌నోన్' అంటూ ఎవరో తెలియని పాత్రగా కల్యాణ్ రామ్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. ఇందులో కల్యాణ్ రామ్ చాలా డిఫరెంట్ లుక్‌లో కనిపిస్తున్నాడు. చేతిలో గన్ పట్టుకుని, ఒత్తుగా జుట్టు పెంచి వెనుక పిలక వేసుకొని, పొడవాటి గడ్డంతో ఇంప్రెస్ చేస్తున్నాడు. అలాగే ఈ నెల 8న టీజర్‌ను రిలీజ్ చేయనున్నట్టు అనౌన్స్ చేశారు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్న ఈ చిత్రం ఫిబ్రవరి 10న విడుదల కానుంది. జిబ్రాన్ సంగీతం అందిస్తున్నాడు.



ఆర్టిస్టుల జీవిత కథతో

# రంగమార్తాండ




ఫ్యామిలీ ఎమోషన్స్, సోషల్ ఇష్యూస్‌తో సినిమాలు చేసే కృష్ణవంశీ.. ఈసారి థియేటర్ ఆర్టిస్టుల జీవితం ఆధారంగా 'రంగమార్తాండ' చిత్రం రూపొందించారు. ప్రకాష్? రాజ్, రమ్యకృష్ణ, బ్రహ్మానందం లీడ్ రోల్స్ చేస్తున్నారు. ఇళయరాజా సంగీతం అందిస్తున్నారు. మరాఠీ క్లాసిక్ మూవీ 'నట సమ్రాట్'కి ఇది రీమేక్. ఇటీవల చిరంజీవి వాయిస్ ఓవర్ ఇచ్చిన ఓ షాయరీని విడుదల చేసిన మేకర్స్, ఇప్పుడు ఒక్కొక్క లీడ్ యాక్టర్‌కి సంబంధించి పాత్రలను పరిచయం చేస్తున్నారు. ఇందులో రాఘవరావు అనే థియేటర్ ఆర్టిస్ట్ క్యారెక్టర్‌లో ప్రకాష్? రాజ్ కనిపించనున్నట్టు రీసెంట్‌గా రివీల్ చేశారు. గురువారం రాజుగారుగా రమ్యకృష్ణ పాత్రను పరిచయం చేశారు. ఇది మన అమ్మానాన్నల కథ అంటూ పోస్టర్స్, వీడియోస్‌పై రాసుండడం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. శివాత్మిక రాజశేఖర్, రాహుల్ సిప్లిగంజ్ ఇతరపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని హౌస్ ఫుల్ మూవీస్, రాజశ్యామల ఎంటర్‌టైన్మెంట్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. అతి త్వరలో ఈ చిత్రం విడుదల కానుంది.



# బిజీగా మారిన నటి శ్రీలీల

రాఘవేంద్రరావు సూపర్ విజన్‌లో తెరకెక్కిన 'పెళ్లిసందడి' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన శ్రీలీల.. బ్యాక్ టు బ్యాక్ ఆఫర్స్ దక్కించుకుని టాలీవుడ్‌లో బిజీ హీరోయిన్‌గా మారింది. రీసెంట్‌గా 'ధమాకా'తో సూపర్ హిట్ అందుకున్న ఆమె.. ప్రస్తుతం బాలకృష్ణ, అనిల్ రావిపూడి చిత్రంలో ఇంపార్టెంట్ రోల్ చేస్తోంది. అలాగే రామ్, నితిన్, వైష్ణవ్ తేజ్ లాంటి యంగ్ హీరోలకు జోడీగా నటిస్తోంది. రామ్ హీరోగా బోయపాటి శ్రీను రూపొందిస్తున్న చిత్రంలో గురువారం నుంచి శ్రీలీల జాయిన్ అయ్యింది. హైదరాబాద్‌లో జరుగుతున్న షూటింగ్‌లో రామ్, శ్రీలీలకి సంబంధించిన సన్నివేశాలను పిక్చరైజ్ చేస్తున్నారు. ఇందులో రామ్‌ని కంప్లీట్ మాస్ క్యారెక్టర్‌లో చూపించబోతున్నాడట బోయపాటి. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న ఇతర నటీనటుల వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నాడు. తెలుగుతో పాటు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సినిమా రిలీజ్ చేయనున్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com